# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 10-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 21 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### కంగ్రాచ్యులేషన్స్ టీమిండియా : పవన్ కల్యాణ్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఛాంపియన్ గా అవతరించడంతో సర్వత్రా అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025ని గెలుచుకున్నందుకు కంగ్రాచ్యులేషన్స్ టీమిండియా అంటూ సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ టోర్నీ మొత్తం టీమిండియా ఆటతీరు అద్వితీయం అని అభివర్ణించారు.

### కొరియన్ యువతులే టార్గెట్..

ఆస్ట్రేలియాలో కీచకావతారం ఎత్తిన ఓ భారత సంతతి వ్యక్తికి అక్కడి కోర్టు 40 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఉద్యోగాల పేరుతో కొరియా యువతులపై అత్యాచారం చేసిన కేసులో దోషిగా తేలాడు.అతడి పేరు బాలేష్ ధంఖర్. నకిలీ ఉద్యోగ ప్రకటనలు ఇవ్వడం... దరఖాస్తు చేసుకున్న వారిలో కొరియన్ యువతులను గుర్తించి వారిని ఇంటర్వ్యూలకు పిలవడం... వారికి మత్తుమందు ఇచ్చి అత్యాచారాలకు పాల్పడడం.

# బీసీలపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలి..

## ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు..



- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పద్మశాలి మహాసభ
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- కులగణనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో త్యాగాలు చేశారు
- రైతన్నలకు ఇస్తున్న ప్రాధాన్యతను నేతన్నలకు కూడా ఇస్తాం
- నేతన్నలకు ప్రభుత్వ ఆర్డర్లను రద్దు చేసిన అప్రతిష్ట ఉండొద్దు
- మండల్ కమిషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచింది
- కులగణన సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారు

### కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే గత ప్రభుత్వం నివాళులు కూడా అర్పించలేదు..

**అఖిల భారత పద్మశాలి మహాసభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,మార్చి9,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలకు ఇస్తున్న ప్రాధాన్యతను నేతన్నలకు కూడా ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు తనను ఆశీర్వదించిన కుటుంబాలకు ఏదైనా చేయాలనే తపనతో ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించిన అఖిల భారత పద్మశాలి మహాసభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. నేతన్నలకు ప్రభుత్వ ఆర్డర్లను రద్దు చేసిన అప్రతిష్ట ఉండొద్దని భావించి మహిళా సంఘాల్లోని వారికి రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్ చెప్పారు. 1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లు రాష్ట్ర నేన్నలకు ఇస్తున్నామన్నారు. ఇక, తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో త్యాగాలు చేశారని సీఎం. రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే మాజీ సీఎం కేసీఆర్ కనీసం చూసేందుకు కూడా వెళ్లలేదని రేవంత్ విమర్శించారు. టెక్స్టైల్ వర్సిటీ ఏర్పాటు చేసి దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టామని గుర్తు చేశారు. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కూడా ఆయన పేరు. పెట్టనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.భారత జోడో యాత్రలో బలహీనవర్గాల కష్టాలను రాహుల్ గాంధీ. చూశారని సీఎ రేవంత్ చెప్పారు. కుగణన చేసి జనాభా దామాషాలో బీసీలకు న్యాయం చేయాలన్నది ఆయన ఆశయమన్నారు. ఈ క్రమంలోనే లక్షల మంది ఎన్యుమరేటర్లను నియమించి రాష్ట్రంలో సకద్బందీగా కులగణన నిర్వహించామని సీఎం రేవంత్ తెలిపారు.మీ ప్రియమైన వారిని ఇవాళే నామినేట్ చేయండి. వారి రేపటి భవిష్యత్తుని భద్రపరచండి మండల కమిషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచింది కాంగ్రెస్" ప్రభుత్వమేనని చెప్పారు. కులగణన నచ్చనివారు సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. తప్పు ఎక్కడ జరిగిందో మాత్రం నిరూపించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కత్తి నరేంద్ర మోడీ మెడకు చుట్టుకుంటుందని బీజేపీ నేతల భయమని సీఎ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.




# ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా...

- 4 వికెట్ల తేడాతో ఇండియా విన్
- 252 పరుగుల టార్గెట్ ను 49 ఓవర్లలో కొట్టేసిన రోహిత్ సేన
- రాణించిన హిట్ మ్యాన్... కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్

రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచింది. ఇవాళ దుబాయ్ లో న్యూజిలాండ్ తో జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. కివీస్ నిర్దేశించిన 252 పరుగుల లక్ష్యాన్నిటీమిండియా మరో ఓవర్ మిగిలుండగానే ఛేదించింది. కోహ్లీ తప్ప మిగతా ప్రధాన బ్యాటర్లందరూ రాణించిన వేళ... 49 ఓవర్లలో 6 వికెట్లకు 254 పరుగులు చేసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఛాంపియన్ గా నిలిచింది. చివర్లో రవీంద్ర జడేజా విన్నింగ్ షాట్ గా బౌండరీ కొట్టడంతో టీమిండియా ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూం నుంచి మైదానంలోకి పరుగులు తీశారు. ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ ఆటను కూడా తక్కువ చేయలేం. ఆ జట్టు సాధించింది 251 పరుగులే అయినప్పటికీ, ఆ స్కోరును కాపాడుకునేందుకు చివరి వరకు పట్టువిడవకుండా పోరాడింది. అయితే, భారత బ్యాట్స్ మెన్ పట్టుదల ముందు కివీస్ ఎత్తుగడలు పనిచేయలేదు. టీమిండియా ఇన్నింగ్స్ చూస్తే... కెప్టెన్ రోహిత్ శర్మ ముందుండి ఇన్నింగ్స్ నడిపించాడు. హిట్ మ్యాన్ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులతో 76 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 31 పరుగులు చేయగా... మాంచి ఫామ్ లో ఉన్న శ్రేయస్ అయ్యర్ 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 48 పరుగులు చేశాడు.

# అసాధారణ ఆట... అసాధారణ ఫలితం...

- ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచిన టీమిండియా
- ఫైనల్లో న్యూజిలాండ్ పై 4 వికెట్ల తేడాతో గెలుపు
- అమోఘమైన ఆల్ రౌండ్ షోతో అలరించిన మన జట్టుకు శుభాభినందనలు" 
- దేశం గర్విస్తోందన్న ప్రధాని మోదీ



దుబాయ్ లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో టీమిండియా విజయం సాధించడంతో యావత్ భారవతాని పులకించిపోయింది. వన్డే ఫార్మాట్ లో నిర్వహించిన ఈ టోర్నీలో టీమిండియా ఛాంపియన్ గా అవతరించింది. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఒక అసాధారణ ఆట... ఒక అసాధారణ ఫలితం అంటూ టీమిండియా గెలుపును కీర్తించారు. "ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని ఇంటికి తీసుకువస్తున్న మన క్రికెట్ టీమ్ ప్రదర్శన పట్ల గర్విస్తున్నాను. టోర్నీ ఆసాంతం అద్భుతంగా ఆడారు. అమోఘమైన ఆల్ రౌండ్ షోతో అలరించిన మన జట్టుకు శుభాభినందనలు" అంటూ మోదీ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# ఉప రాష్ట్రపతిని పరామర్శించిన ప్రధాని మోదీ

- ఢిల్లీ ఎయిమ్స్ క్రిటికల్ కేర్ యూనిట్లో ధంకర్ కు చికిత్స
- ఉప రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్న ఎయిమ్స్ కార్డియాలజీ విభాగం
- త్వరగా కోలుకోవాలంటూ మోదీ స్పందన



న్యూఢిల్లీ,మార్చి9,(నిజం చెపుతాం) భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ అస్వస్థతకు గురయ్యారు. ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయన ఇవాళ ఢిల్లీ ఎయిమ్స్ లో చేరారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రధాని మోదీ నేడు ఢిల్లీ ఎయిమ్స్ ను సందర్శించారు. చికిత్స పొందుతున్న జగదీప్ ధంకర్ ను పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఈ విషయాన్ని మోదీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఉప రాష్ట్రపతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని, ఆయన ఆరోగ్యం కోసం ప్రార్థిస్తున్నానని తెలిపారు.


# ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణానికి రూ. 11 వేల కోట్లు మంజూరు

- గురుకుల పాఠశాలకు రూ.200 కోట్లు చొప్పున పరిపాలన అనుమతులు
- ఇలాంటి స్కూల్స్ దేశంలో ఎక్కడా లేవు
- అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం
- ప్రైవేట్లో చదివించలేని పిల్లలకు కార్పొరేట్ స్థాయి. వసతులతో విద్య అందిస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి భట్టి విక్రమార్క



హైదరాబాద్,మార్చి9,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా. ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల విషయంలో కీలక ముందడుగు వేసింది. ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణానికి రూ. 11 వేల కోట్లను విద్యాశాఖ మంజూరు చేసింది. 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురుకుల పాఠశాలల నిర్మాణానికి నిధులు విడుదల చేసింది. ఒక్కో గురుకుల పాఠశాలకు రూ.200 కోట్లు చొప్పున పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇలాంటి స్కూల్స్ దేశంలో ఎక్కడా లేవన్నారు. 20-25 ఎకరాల్లో అన్ని వసతులతో టీచింగ్ ఫ్లాప్స్ కూడా అక్కడ వసతి ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు.

# వైభవంగా తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు..




తిరుమల: శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఆదివారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై తొలి రోజు సీత, లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి దర్శనమిచ్చారు. పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులను కటాక్షించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుంచి జరుగుతున్నాయి. సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో ..

## వైభవంగా తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుంచి జరుగుతున్నాయి. సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో “నీరాళి మండపాన్ని” నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి..రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధులలో ప్రదక్షిణగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

## విజన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 9 :- రమణయ్యపేట రోటరీ ఆశ్రయ వృద్ధుల ఆశ్రమంలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా క్లబ్బు అధ్యక్షురాలు ఎం వి ఎస్ ఎల్ ప్రసూన మాట్లాడుతూ మన భారతదేశంలో విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు కనిపిస్తాయని అన్నారు. ఏ సమాజంలో అయినా, ఏ కాలంలో అయినా మంచిని ఆచరించడం చెడును తిరస్కరించడం ఆరోగ్యకరమైన లక్షణమని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళల్లో కూడా చైతన్యం వచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. స్త్రీ పురుషులు



సమానమనే సంస్కృతి నేడు పెరుగుతుందన్నారు. ఇటువంటి సమాజంలో స్త్రీలు విశాలమైన, విస్తారమైన పాత్ర పోషిస్తున్నారని ప్రసూన తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యురాలు డాక్టర్ సరోజ మహిళలకు ఆధ్యాత్మిక విషయాలపై క్విజ్ నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్ ఎం. విశ్వేశ్వరరావు, క్లబ్ కార్యదర్శి శ్రీదేవి రెడ్డి, కోశాధికారి శ్రీవాణి, సభ్యులు నాగిరెడ్డి లక్ష్మి, ముత్తా రాజేశ్వరి, ఎం రమాసుందరి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు వన్ టవున్ పరిధిలో కార్డెన్ సెర్చ్

**- సుమారు 130 ఇళ్ళ లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు...**

**- ఎటువంటి ధ్రువ పత్రాలు లేని 13 బైక్ లు స్వాదీనం...**



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో (తిరుపతి జిల్లా):నేర నియంత్రణ లో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలు మేరకు గూడూరు డిఎస్పి గతా కుమారి సూచనల తో తిరుపతి జిల్లా, గూడూరు పట్టణం, ఒన్ టవున్ పోలీసు స్టేషన్ పరిది లోని ఆరుందతీయ వాడ లో వన్ టవున్ సిఐ శేఖర్ బాబు ఆద్వర్యం లో ఒన్ టవున్ ఎస్సై లు తిరుపతయ్య, వెంకయ్య,2 టవున్ ఎస్సై మరియు పోలీసు సిబ్బంది తెల్లవారు ఝామున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ కార్డెన్ సెర్చ్ లో సుమారు 130 ఇళ్ళ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కొందరి వద్ద ఎటువంటి ధ్రువ పత్రాలు లేని 13 బైక్ లును గుర్తించి, సంభందించిన వాహనాలను స్వాదీనం చేసుకున్నారు మత్తు పదార్థాలు వాడడం, రవాణా చేయడం,కలిగి వుండడం నేరమని,ఇదే సమయంలో నేర ప్రవృత్తి తో జీవితాలు నాశనం చేసుకోవద్దని, సమాజంలో శాంతి యుతంగా జీవించాలని చట్టాలను ఎవరైనా అతిక్రమించితే కఠినంగా శిక్షలు వుంటాయని పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తూ వుంటారని కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్న పోలీసులు తెలియచేసారు.

## ప్రజా పోరాటంలోనే నిరంతరం కమ్యూనిస్టులు

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు**

**- దేశంలో పెరిగిపోతున్న పేదరికం**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 9:అమర వీరుల స్ఫూర్తితో నిరంతరం ప్రజాసేవ చేస్తే ప్రజలు కమ్యూనిస్టులను తప్పనిసరిగా ఆదరిస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఆదివారం కాకినాడ అన్నదాన సమాజంలో “నవ సమాజం కోసం” పుస్తకావిష్కరణ సభ సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో వి శ్రీనివాసరావు ముఖ్యవక్తగా ప్రసంగించారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అంటే ఆ కాలంలో ప్రజా పోరాటాల చరిత్రే అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో స్వాతంత్రోద్యమ కాలంలోనే కమ్యూనిస్టు బీజాలు పడ్డాయన్నారు. ఆనాడు కాకినాడ అన్నదాన సమాజంలో రహస్యంగా పార్టీ ఏర్పడిందన్నారు. 1934-1964 మధ్య జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ ఘట్టాలను వివరిస్తూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జీ “నవ సమాజం కోసం” పేరుతో పుస్తకం రచించడం అభినందనీయమన్నారు. కమ్యూనిజం అంతరించిపోయిందని ప్రచారం జరిగిన అమెరికాలోనే కమ్యూనిస్టుల పేరు వింటేనే అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉలిక్కి పడుతున్నారని తెలిపారు. ప్రపంచంలో దేశంలో ఆర్థిక సంక్షోభం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో ప్రజలు ఎర్రజెండా వైపు చూస్తారని, అమరుల స్ఫూర్తితో ప్రజల నుండి నేర్చుకుని ఉద్యమాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు. డాక్టర్ చెలికాని స్టాలిన్, పి చిరంజీవినీ కుమారిలతో పాటు సిపిఐ నాయకులు తాటిపాక మధు, బోడకొండ, కె సత్తిబాబు, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె వెంకటేశ్వర్లు, లిబరేషన్ నాయకులు గొడుగు సత్యనారాయణ, చిన్నబిల్లి నాగేశ్వరరావు, సిపిఐ ( ఎంఎల్) నాయకులు నాగరాజు, కొండ దుర్గారావు, సిపిఎం తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి టి అరుణ్ తదితరులు మాట్లాడారు. దేశాన్ని మతోన్మాద శక్తుల బారినుండి కాపాడుకోవాలన్నారు. ఐక్య ఉద్యమాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎన్నో కమ్యూనిస్టు చారిత్రక ఘట్టాలను సేకరించి పుస్తకాన్ని ప్రచురించిన శేషబాబ్జీ కృషిని అభినందించారు. కమ్యూనిస్టు ఉద్యమం అమరులైన నాయకుల కుటుంబ సభ్యులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది. సభా ప్రాంగణంలో అమరుల ఫోటోలతో పాటు వారి గురించి క్లుప్తంగా తెలియచేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సభకు ముందుగా అమరులకు నివాళులు అర్పించారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎవి నాగేశ్వరరావుతో పాటు రచయిత దువ్వ శేషబాబ్జీ, జిల్లా కమిటీ సభ్యులు జి బేబిరాణి, కెఎస్ శ్రీనివాస్, సిహెచ్ రమణి, సిహెచ్ రాజ్ కుమార్, నీలపాల సూరిబాబు, నగర కమిటీ సభ్యులు కె



సత్తిరాజు, మలక వెంకట రమణ, దుంపల ప్రసాద్, కె నాగ జ్యోతి, సిహెచ్ వేణు, డి క్రాంతి కుమార్, చంద్రావతి, చంద్రమళ్ళ పద్మ, రాజా, అప్పారెడ్డి, అజయ్, చిన్న, సింహాచలం, రొంగల ఈశ్వరరావు, పద్మ, రాణి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సభకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పలివెల వీరబాబు ఆహ్వానం పలుకగా, ఎం రాజశేఖర్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి కళాకారులు ఆలపించిన అభ్యుదయ గీతాలు అలరించాయి.

## బందరులో పారిశుధ్యం అంతంత మాత్రమే



మచిలీపట్నం,మార్చి 9,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో పారిశుధ్యం పడకేసింది.ప్రధాన రహదారుల వెంబడి అక్కడక్కడ చెత్త కనవడుతోంది.అంతర్గత రహదారుల్లో సైతం కూడా పారిశుధ్యం అంతంత మాత్రమే నని ప్రజలు పెదవి విరుస్తున్నారు.దానికి తోడు ఇటీవల పట్టణంలో ఆక్రమణలను మున్సిపల్ అధికారులు తొలగించే పనులు చేపట్టారు.ప్రధాన రహదారుల వెంబడి ఉన్న బడ్డీ కోట్లను తొలగించారు.వీటితోపాటు డ్రెయినేజీ లపై ఉన్న చప్టలను కూడా తొలగించారు.దీనికి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఐతే వీటి తొలగింపు వల్ల డ్రెయినేజీ వ్యవస్థ కొంత మేర దెబ్బ తింది.దీని కారణంగా పట్టణంలో కొన్ని చోట్ల మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది.బెల్లంకోట్ల సందులో డ్రెయినేజీ మురుగునీరు రోడ్డుపై పారుతోంది.దుర్వాసన వస్తుందని ప్రజలు వాపోతున్నారు.రోజు వేల మంది ప్రజలు తిరిగే రహదారి కావటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.అలాగే స్థానిక ఈడేపల్లిలో ని శక్తిగుడికి వెళ్ళే దారిలో ఉన్న మాస్టర్ ఇకే బాలభాను విద్యాలయం పక్కన డ్రెయినేజీ మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది.గత కొన్ని రోజులుగా ఇదే తంతు.రోజు వేలమంది తిరిగే రోడ్డు,పైగా ప్రక్కనే స్కూలు,వందలమంది పాఠ శాల పిల్లలు తిరిగే రహదారి.కానీ దీనిని పట్టించుకున్న నాథుడే లేరు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వాసన వస్తున్నా ,ఇబ్బంది పడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవటం లేదని వాపోతున్నారు.ఇటువంటి సమస్యలు పట్టణంలో కొన్ని చోట్ల నెలకొన్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళలకు ప్రత్యేక హెల్త్ చెకప్ పోస్టర్ ను ఆవిష్కరించిన మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 9 :- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక హెల్త్ చెకప్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సుస్మితా రాంనాథన్. ఐపీఎస్ కాకినాడ జిల్లా మరియు డా. శ్యామల, ఐసిఎంఆర్ విచ్చేసి ప్రస్తుత కాలంలో మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో మేలు అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు కుటుంబాల్లోనే కాదు, సమాజ అభివృద్ధిలోనూ కీలక భూమికను పోషిస్తారని అలాంటి వారికి ఆరోగ్యం కూడా ఎంతో అవసరం అని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కలిపించారు.ఈ కార్యక్రమములో భాగంగా మహిళల కు సమగ్ర ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రత్యేక హెల్త్ ప్యాకేజీని ఆవిష్కరించారు. ఈ ప్యాకేజీ ద్వారా ప్రజలకు అధునాతన వైద్య సేవలు, నిర్దిష్ట ఆరోగ్య పరీక్షలు, మరియు అవసరమైన చికిత్సలు మరింత అందుబాటులోకి రానున్నాయి.మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ శ్రీ శుభాకర రావు మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేక హెల్త్ ప్యాకేజీ గురించి వివరించారు.రక్త పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కాన్ , థైరాయిడ్, విటమిన్స్, పాప్స్మియర్ మరియు గైనకాలజిస్ట్, జనరల్ మెడిసిన్ వైద్యులు సూచనలు అతి తక్కువ ఖర్చు కి అందించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ శ్రీ శుభాకార రావు . మెడికల్ సూపరింటెండెంట్ డా. గౌతమ్ రామ్ , వైద్యులు,



మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి లోకేష్ చొరవ చూపాలి.. అసెంబ్లీలో చర్చించాలి**

**- కనీస వేతనం 10వేలు- మెనూ ఛార్జి 30రూ లకు పెంచాలి**

**- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్...**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి): సత్యవేడు నియోజకవర్గ వరదయ్యపాలెంలోడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం చంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు 82 వేల మందికి పైగా పనిచేస్తున్నారని 22 సంవత్సరాలుగా ఇదే వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికులకు ఇస్తున్న వేతనం 3వేల రూపాయలని 8 గంటలకు పైగా సమయం వెచ్చించాల్సి వస్తుందని. పిల్లలకు నాణ్యమైన ఆహారం వండి వడ్డించాలన్న ప్రభుత్వం నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నామని, అది వండి వడ్డిస్తున్న మహిళా కార్మికులు పట్ల వారి జీతాల పెంపు పట్ల. మెనూ చార్జీ 30 రూ..కూ పెంపు పట్ల ం కేరళ, తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాల మాదిరిగా మధ్యాహ్న భోజన కార్మికులకు యూనిఫామ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ, పి ఎఫ్ సౌకర్యం, హెల్త్ కార్డు సౌకర్యం, గుర్తింపు కార్డు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వమే గ్యాస్ ను



ఉచితంగా సరఫరా చేయాలని డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికులు ఎక్కువమంది ఎస్సీ, ఎస్టీ బీసీలకు సంబంధించిన వారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

## స్మార్ట్ సిటీలో ఫ్రీ ఫ్లెక్స్ సిటీ ఉత్తర్వులు అమలు కావడం లేదు

**- పౌరసంక్షేమసంఘం**

కాకినాడ, మార్చి 9 (నిజం ప్రతినిధి)ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన దృష్ట్యా కాకినాడ నగరంలో ఫ్లెక్స్ బోర్డులు విచ్చల విడిగా ఏర్పడుతున్నా యని వీటిని కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం వెంటనే తొలగించాలని పౌరసంక్షేమ సంఘండిమాండ్ చేసింది. జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఫ్రీ ఫ్లెక్స్ సిటీ రహదారుల్లో భానుగుడి నుండి నూకాలమ్మ గుడి మీదుగా కలెక్టరేట్ వరకు.. మెయిన్ రోడ్ సినిమా రోడ్ దేవాలయం వీధి రహదారుల్లో ఫ్లెక్స్ బోర్డులు విపరీతంగా వుండడం శోచనీయ మన్నారు. టుటౌన్ ఓవర్ బ్రిడ్జి పై సంపూర్ణ శిథిలా వస్థలో వున్న రైలింగ్ స్తంభాలకు నిలువెత్తు ఫ్లెక్స్ బోర్డులు కట్టించడం అత్యంత దురదృష్టక రమన్నారు. కాకినాడ కమీషనర్ తగు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జరిమానాలు కేసులు నమోదు లేకపోవడం వలన ఫ్రీ ఫ్లెక్స్ సిటీ ఉత్తర్వులను కూటమి ప్రభుత్వ పాలక శ్రేణులు కూడా లెక్క చేయడం లేదన్నారు. స్మార్ట్ సిటీ అంటే ప్రభుత్వ దేవాలయాల వద్ద విద్యుత్ స్తంభాలకు ఇష్టారాజ్యంగా ఫ్లెక్స్ బోర్డులు కట్టుకోవడమే నన్నట్టుగా భావిస్తున్నా రన్నారు. కార్పోరేషన్ ఆర్థిక మాంద్యం వలన నగరంలో 60శాతం విద్యుత్ దీపాలు వెలగని దుస్థితి వుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా నగర పార్కుల్లో కొలువైన షటిల్ బ్యాడ్మింటన్ వాలీబాల్ కోర్టుల వద్ద తప్ప జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాల వద్ద ఏ ఒక్క ఫ్లడ్ లైట్లు వెలగడం లేదన్నారు.

## అనపర్తి గ్రామానికి చెందిన చిన్నారి కి నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎక్సమినేషన్ లో రాష్ట్ర స్థాయిలో 9 వ ర్యాంక్ ...

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి: మార్చి9 నిజం చెప్తా న్యూస్ సికింద్రాబాద్ నందు ఫాదర్ ఫ్రాన్సిస్ మెమోరియల్ హైస్కూల్లో 4 వ తరగతి చదువుతున్న దొండపాటి. తన్మయ సాహిత్య ఎయిమ్స్ ఒలింపియాడ్ హంట్ -2024-25 నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎక్సమినేషన్ లో రాష్ట్ర స్థాయిలో 9 వ ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటింది. తమ విద్యార్థిని విజయం పట్ల ఫ్రాన్సిస్ హై స్కూల్ ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఒలింపియాడ్ నిర్వాహకులు, ప్రముఖుల చేతుల మీదుగా మెడల్ ,ప్రశంసా పత్రాన్ని రవీంద్ర భారతి, హైదరాబాద్ లో చిరంజీవి తన్మయ సాహిత్య అందుకుంది. ఈ సందర్భంగా తోటి విద్యార్థులు , విద్యార్థిని స్వగ్రామం అనపర్తిలో శ్రీ లావణ్య స్కూల్ కరస్పాండెంట్ ఎస్. నాగార్జున చిన్నారి విజయాన్ని ప్రశంసించారు. పలువురు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.



# అర్చకునికి ఉచితంగా గృహ నిర్మాణం



## - సౌకర్యం కల్పించిన ఊరుగొండ శ్రీనివాస్.

గార్ల, మార్చి 9, నిజం న్యూస్:-గార్ల మండలంలోని సీతంపేట గ్రామంలో రామాలయ అర్చకులు, యాదగిరి స్వామి నిత్యం దేవుని సన్నిధిలో ఉండాలనే సంకల్పంతో భక్తులకు అందుబాటులో ఉండాలని, సామాజిక సేవ భావం కలిగిన వ్యక్తి, సౌమ్యవాది, అనేక సేవలందిస్తున్న, ఊరుకొండ శ్రీనివాస్ గ్రామస్తుల కోరిక మేరకు, మూడు నెలల్లోనే ఇంటిని నిర్మాణం చేయించి అప్పగించడం జరిగింది. మార్చి 9వ తారీఖున ఆదివారం రోజు నూతన గృహప్రవేశ కార్యక్రమము కూడా గ్రామస్తుల సమక్షంలో చేసినారు. ఈ సందర్భంగా సీతంపేట తదితర గ్రామ ప్రజలందరికీ ఉచిత భోజన సౌకర్యం, కూడా కల్పించి సామాజిక సేవా భావం కలిగిన వ్యక్తి, ఊరుగొండ శ్రీనివాస్, గ్రామస్తులు అభినందించారు. ఈ విధంగా గ్రామంలో అనేక అభివృద్ధి సేవాభావాలతో ఊరుగొండ శ్రీనివాస్ చేస్తున్నందున సీతంపేట తదితర గ్రామ నాయకులు పెద్దలు పుర ప్రముఖులు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఊరుగొండ శ్రీనివాస్ నిలవాలని కోరారు.

# నిరుపేదల వరం ఇందిరమ్మ పథకం



## - ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంత్రి సీతక్క.

ఏటూరునాగారం మార్చి9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇల్లు నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం లోని గ్రామంలో రూ.5 లక్షల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికిరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తొ కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. ఈ రోజు జిల్లా లో మొదటి సారిగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని అన్నారు.మోడల్ హౌస్‌ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తు లలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ, తహశీలదార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


# అర్చకునికి ఉచితంగా గృహ నిర్మాణం

## - సౌకర్యం కల్పించిన ఊరుగొండ శ్రీనివాస్.

గార్ల, మార్చి 9, నిజం న్యూస్:-గార్ల మండలంలోనిసీతంపేట గ్రామంలో రామాలయ అర్చకులు, యాదగిరి స్వామి నిత్యం దేవుని సన్నిధిలో ఉండాలనే సంకల్పంతో భక్తులకు అందుబాటులో ఉండాలని, సామాజిక సేవ భావం కలిగిన వ్యక్తి, సౌమ్యవాది, అనేక సేవలందిస్తున్న, ఊరుకొండ శ్రీనివాస్ గ్రామస్తుల కోరిక మేరకు, మూడు నెలల్లోనే ఇంటిని నిర్మాణం చేయించి అప్పగించడం జరిగింది. మార్చి 9వ తారీఖున ఆదివారం రోజు నూతన గృహప్రవేశ కార్యక్రమము కూడా గ్రామస్తుల సమక్షంలో చేసినారు. ఈ సందర్భంగా సీతంపేట తదితర గ్రామ ప్రజలందరికీ ఉచిత భోజన సౌకర్యం, కూడా కల్పించి సామాజిక సేవా భావం కలిగిన వ్యక్తి, ఊరుగొండ శ్రీనివాస్, గ్రామస్తులు అభినందించారు. ఈ విధంగా గ్రామంలో అనేక అభివృద్ధి సేవాభావాలతో ఊరుగొండ శ్రీనివాస్ చేస్తున్నందున సీతంపేట తదితర గ్రామ నాయకులు పెద్దలు పుర ప్రముఖులు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఊరుగొండ శ్రీనివాస్ నిలవాలని కోరారు.




# నర్సంపేట స్టేడియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 9(నిజం న్యూస్ ) ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ 303 వరంగల్ ఎలక్ట్ గవర్నర్ %ు% నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లిడాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని వివిధ రంగాలలో గుర్తింపు పొందిన ఉత్తమ మహిళామణులకు సన్మానం చేయడం జరిగింది.. చిన్నతనం నుండి ఎంతో కష్టపడి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తూ, మహిళలను చైతన్య పరుస్తూ అంగన్ వాడి రాష్ట్ర అధ్యక్షురాలుగా ఉన్నటువంటి నల్ల భారతి గారిని,, చిన్నప్పటినుండే పాలు పెరుగు అమ్మేతు గ్రామీణ ప్రాంతంలో నుండి ఎంతో కష్టపడి రాజకీయ రంగంలో రాణిస్తూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగాలి ఉన్నటువంటి కర్నాటి పార్వతమ్మ గారిని...వైద్యరంగంలో తన వంతు సేవలందిస్తూ స్టేడియంలోని క్రీడాకారులకు ఎల్లప్పుడూ ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న ఏ ఎన్ ఎం రజిత గారిని, నర్సంపేట స్టేడియంలో ప్రతిరోజు వాకింగ్ చేస్తూ 120 కేజీల బరువు నుండి ఎంతో పట్టుదల కృషితో ప్రతిరోజు వాకింగ్ చేస్తే 60కేజీల ఇలా బరువు తగ్గిన ఆయేష గారిని ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఎలక్ట్ గవర్నర్,నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ గారు సన్మానించడం జరిగింది... ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆడెపు సదానందం గారు, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి సంకినేని కృష్ణగారు, ప్రధానోపాధ్యాయులు కాంతారావు గారు, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు మల్లేష్ గారు, అహ్మద్ పాషలి గారు, నల్ల రాజశేఖర్ రెడ్డిలి గారు, సంతోష్‌లి



, శ్రీధర్, నల్ల వీర ప్రతాప్‌లి మరియు నర్సంపేట వాకర్స్ అసోసియేషన సభ్యులు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్ పై ఇండియా టీం గెలవాలని శ్రీ రామలింగేశ్వరునికి త్రివర్ణ పతాక రూపంలో పూజలు

జయశంకర్ భూపాలపల్లి/ఘనపురం (నిజం చెపుతాం) మార్చి 9: భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం, లక్ష్మారెడ్డి పల్లి లో శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయంలో త్రివర్ణ ప్రతాక రూపంలో అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు దుబాయ్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో న్యూజిలాండ్ పై భారత క్రికెట్ జట్టు గెలవాలని కాంక్షిస్తూ ప్రత్యేక గ్రామస్తులు, యువకులు ప్రత్యేక పూజలు జరిపారు. న్యూజిలాండ్ తో జరిగే పోరులో భారత క్రికెట్ జట్టు భారీ విజయం సాధించి, భారత దేశ కీర్తి కిరీటంలో మరొక మైలు రాయిని చేర్చాలని మనస్ఫూర్తిగా కోరారు. భారత్ విజయం సాధించాలని క్రికెట్ అభిమానులు సైతం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఆటను ఆసక్తిగా తిలకించడానికి అభిమానులు ఉవ్విల్లూరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బలబత్తుల రాజ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ ఓద్దుల విజయ అశోక రెడ్డి, మామిడాల విజయ్, వీరగోని నాగరాజ్, పున్నం భాస్కర్ రెడ్డి, సాదు చంద్రయ్య, వీరమల్ల శ్రీశాంత్ రెడ్డి, ఎడ్ల.సంతోష్, విద్వత్, మేడిపల్లి సాత్విక్, శ్రావ్య, పెండ్యాల వినయ్, రిషి వర్ధన్, బొక్క గంగాధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# రాయల్ మొగల్ బిర్యానీ హోటల్‌ను తక్షణమే సీజ్ చేయాలి

## -ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలి!

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 9, ( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజార్, తొర్రూరు బస్టాండ్ పక్కన ఉన్న రాయల్ మొగల్ బిర్యానీ హోటల్ మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఈ హోటల్‌లో నిత్యం పూర్తిగా ఉడకని గోవు మాంసం, గడువు ముగిసిన మసాలాలు, కూరగాయలు వాడటం, పాత బిర్యానీని మళ్లీ వేడి చేసి అమ్మడం వంటి అనేక ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా, ఫ్రై ఐటమ్స్ పేరుతో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా పట్టించుకోకుండా లాభం కోసం యజమాన్యం నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రజలను ప్రమాదంలోకి నెడుతోంది. అధికారులకు ఇప్పటికే అనేక ఫిర్యాదులు అందాయి. ప్రజల భద్రత దృష్ట్యా ఈ హోటల్‌ను తక్షణమే మూసివేయాలి.తినడానికి అనర్హమైన ఉడకని గోమాంసం %-% ప్రజల ఆరోగ్యానికి ముప్పు.హోటల్‌లో తాజా మాంసం పేరుతో పూర్తిగా ఉడకని గోమాంసం వడ్డిస్తున్నారు. మాంసం కఠినంగా ఉండటంతో పాటు, పూర్తిగా ఉడకకపోవడం వల్ల జీవాణువులు పెరిగే అవకాశం ఉంది. ఇది తిన్న వినియోగదారులు తీవ్రమైన జీర్ణ సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్, విరేచనాలు, వాంతులు వంటి సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది.గడువు ముగిసిన మసాలాలు %-% ఆరోగ్యాన్ని నాశనం చేసే పద్ధతులుహోటల్ యజమాన్యం గడువు ముగిసిన మసాలాలను తిరిగి ప్యాక్ చేసి వాడుతున్నట్లు సమాచారం. ఇది పూర్తిగా ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించే చర్య. గడువు ముగిసిన మసాలాల వల్ల లివర్ డ్యామేజ్, ఫుడ్ అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే అవకాశముంది.మిగిలిన బిర్యానీ మళ్లీ వేడి చేసి అమ్మకం %-% ప్రజల ప్రాణాలకు ముప్పు.రాయల్ మొగల్ బిర్యానీ హోటల్‌లో రెండు మూడు రోజుల క్రితం మిగిలిన బిర్యానీని తిరిగి వేడి చేసి తాజా బిర్యానీగా విక్రయిస్తున్నారు. పాత బిర్యానీని వేడి చేయడం వల్ల టాక్సిన్లు ఏర్పడి తీవ్ర అనారోగ్యానికి దారి తీస్తాయి. ఇది తిన్నవాళ్లకు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, విరేచనాలు వచ్చే అవకాశం ఉంది.హోటల్‌లో ఫ్రై ఐటమ్స్ పేరుతో అక్రమ మద్యం విక్రయం.ఈ హోటల్‌లో ఫ్రై ఐటమ్స్, స్పెషల్ కబాబ్, మటన్ ఫ్రై పేరుతో మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం. కుటుంబాలతో భోజనం చేసేందుకు వచ్చే ప్రజలకు ఇక్కడి పరిస్థితులు అసౌకర్యంగా మారుతున్నాయి.హోటల్‌కు మద్యం అమ్మేందుకు అనుమతి ఎవరు ఇచ్చారు? ఇది పూర్తిగా అక్రమమైతే సంబంధిత అధికారులు ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?





**మద్యం విక్రయానికి సంబంధించి ఈ హోటల్ యజమానిపై కేసు నమోదు చేయాలి!..**

**నిబంధనలకు విరుద్ధంగా హోటల్ కార్యకలాపాలు %-% ప్రజల ఆగ్రహం...**

ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా అపహాస్యం చేస్తూ, హోటల్‌ను ఇష్టారాజ్యంగా నడుపుతున్న యజమాన్యంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య విభాగం అధికారులు, మునిసిపల్

**అధికారులు ఇప్పటి వరకు ఏ చర్యలూ తీసుకోకపోవడం ప్రజల్లో అనుమానాలకు దారి తీస్తోంది.**

**ప్రజల డిమాండ్ %-% తక్షణమే హోటల్‌ను సీజ్ చేయాలి!**

ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఈ హోటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆహార భద్రతా అధికారులు, మునిసిపల్ అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి హోటల్ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.

**తక్షణమే తీసుకోవాల్సిన చర్యలు..**

రాయల్ మొగల్ బిర్యానీ హోటల్‌పై దాడులు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలు చెక్ చేయాలి.పూర్తిగా ఉడకని మాంసాన్ని వాడుతున్న హోటల్ యజమాన్యంపై కేసు నమోదు చేయాలి.గడువు ముగిసిన పదార్థాలను వాడుతున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి.పాత బిర్యానీని తిరిగి వేడి చేసి అమ్ముతున్న వ్యవహారంపై విచారణచేయాలి.హోటల్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి.ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్న ఇలాంటి హోటళ్లను తక్షణమే మూసివేయాలి.

**ప్రజలకు విజ్ఞప్తి:**

ఈ హోటల్‌లో ఆహారం తినబోకండి.అధికారులకు ఫిర్యాదు చేయండి.ఆహార నాణ్యతను పరిశీలించి ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలను తినకండి."ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే హోటళ్లకు తగిన శిక్ష పడాల్సిందే!"

# బయ్యారంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బయ్యారం:మార్చి. 09. నిజం చెపుతాం )బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1972-73 ఎస్ఎస్‌సీ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విద్యాబుద్దులు నేర్పిన ఆనాటి వారి గురువులు తిరుమల వెంకటరెడ్డి, పోటు నారాయణ రావు, మోహన చారి లను ఆహ్వానించి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు.ఆ తర్వాత ఉపాధ్యాయులను, బయ్యారం ఎమ్ఈఓ దేవేంద్ర చారి లను పూలమాల,శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గురువులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం యువత పాటుపడాలని జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా కూడా తల్లిదండ్రులను,గురువులను మర్చిపోవద్దన్నారు.అనంతరం గురువులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వై.పట్టాభి రామయ్య,వి.సాంబశివరావు,ఆర్



వి.ప్రసాదరావు,కత్తి. ఉమామహేశ్వరరావు, ఎన్. సాంబశివరావు, వేమిశెట్టి.చంద్ర శేఖర్,సుధారాణి,సరోజిని ,అమృత,బి.రాంబాబు,ఎన్.వెంకటేశ్వర్లు, సిహెచ్.నరోత్తమ రెడ్డి,వన్నం.రామారావు, బాబురావు,కె.వెంకటేశ్వర్లు,జారే.బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రాయల రవన్నకు విప్లవ జోహార్లు



## -ప్రతిఘటనోద్యమాలతో ముందుకు తీసుకుపోదాం.
## -నందగిరి వెంకటేశ్వర్లు.

బయ్యారం:మార్చి. 09.(నిజం చెపుతాం )సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతిఘటనో ద్యమ పోరాట సారధి విప్లవదిశాలి కామ్రేడ్ రవన్న రాష్ట్ర కార్యదర్శిగా.కేంద్ర కమిటీ సభ్యులుగా సుదీర్ఘకాలంపని చేస్తూ తుది శ్వాస వరకు అజ్ఞాత జీవితం చేపట్టి ప్రతిఘటనోద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ ప్రతిఘటనోద్య మాలను నిర్మించిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ నేడు వెంకట్రాంపురం కామ్రేడ్ దొరన్న స్మారక భవన్లో బయ్యారం ఎస్ డి ఎల్ సి సభ్యులు రామచంద్రుల మురళి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభలో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాల్ని పునికి పుచ్చుకొని కామ్రేడ్ చారుముజుందార్ రాజకీయాలతో ప్రభావితమై పార్టీలో పనిచేస్తూ 1968లో దేశాన్ని అట్టుడికించిన విప్లవోద్యమంలో కొత్త నాయకత్వాన్ని అందించారు.అలా రగిలిన నిప్పురవ్వ కామ్రేడ్ రవన్న చారు ముజుందార్ రాజకీయాలతో ప్రభావితమై తన డిగ్రీ మూడవ సంవత్సరం చదువును వదిలేసి అజ్ఞాత జీవితం చేపట్టాడు. అప్పటినుండి కామ్రేడ్ రవన్న.2016 మార్చి 9 న తను తుది శ్వాస వదిలే వరకు 47 సంవత్సరాలు కఠిన కఠోర రహస్య జీవితాన్ని కొనసాగించాడు కామ్రేడ్ రవన్న గోదావరిలోయ గిరిజన రైతాంగ పోరాటానికి సారద్యం వహించాడు.సుదీర్ఘ కాలం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా. కేంద్ర కమిటీ సభ్యులుగా కొనసాగాడు రవన్న సిద్ధాంతాన్ని ఆచరణను సమన్వయంతో నడిపించిన గొప్ప నాయకుడు.కామ్రేడ్ రవన్న కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని మాటల్లోనే కాదు ఆచరించి చూపాడు.కామ్రేడ్ రవన్న లక్ష్యసాధన కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో ప్రజాయుద్ధ పందా మార్గంలో ప్రతిఘటన పోరాటాలు నిర్మించడమే కామ్రేడ్ రవన్నకు నిజమైన నివాళులర్పించిన వారు అవుతామని పిలుపునిచ్చారు. కామ్రేడ్ రవన్నని స్మరించుకుంటూ ఖమ్మంలో తేదీ: మార్చి 11 ఖమ్మంలో జరుగు ర్యాలీని సభను జయప్రదం చేయాలని విప్లవ శ్రేణులను విప్లవ అభిమానులను కోరుతున్నాం.ఈ సభలో నందగిరి సత్యం.బోల్లం సోమక్క, తూముల నరసింహారావు, వల్లాలబిక్షం,అజ్మీరతేజ,కొండ సాయమ్మ,బచ్చలిరత్న,లక్కం చందర్రావు,కొక్కు లక్ష్మి,నాగిరెడ్డి అమ్మ అక్క. సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల సాధన కోసమే ప్రపంచ మహిళా దినోత్సవం



## - మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

ఏటూరునాగారం (ములుగు) మార్చి 9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు రకాల పథకాలు ప్రవేశపెడుతుందని, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభోత్సవం చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఈ నెల 5, 6 తేదీలలో జిల్లాలోని మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 16 రకాల క్రీడా పోటీలను నిర్వహించగా విజేతలకు మంత్రి సీతక్క బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో మహిళ లేనిదే లోకం లేదని, మహిళలతోనే ప్రపంచం ఉందని ఆమె అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరోవ చూస్తున్నారని, మహిళల హక్కుల సాధన కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. కష్టాలలో ఉన్న మహిళ కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి పలు నిర్ణయాలు తీసుకున్నారని, మహిళలను అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇందిరమ్మ మహిళ క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోల్ పంపు, రైస్ మిల్లులు, సోలార్ పవర్ తయారీ, ఆర్టీసీ బస్సులతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఇప్పటికే 37% మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25% రాయితీని వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 9,(నిజం న్యూస్) ప్రభుత్వ లక్ష్యం మేరకు ఎల్ఆర్ఎస్పై మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్పై స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మచారీ, సంబంధిత శాఖల అధికారులు, ల్యాండ్ డెవలపర్లు, ప్లానర్స్ తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం తగ్గింపు వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు.ఈనెల 31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు చేపట్టాలన్నారు. ప్రతి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అదేవిధంగా జిల్లాకు



సంబంధించిన హెల్ప్ డెస్క్ సాయిరాం జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సెల్ నెంబర్ 9652123655లో, మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం హెల్ప్ డెస్క్ నెంబర్ 9849302943 లో తొర్రూరు, డోర్నకల్ హెల్ప్ డెస్క్ నెంబర్ 7032796623 మరిపెడకు సంబంధించి 9000941275 నెంబర్లలో సంప్రదించి ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని ఎంపీడీవో ఎంపీఓ లను సందేహాలు సమాచారం కొరకు సంప్రదించగలరని ఈ సందర్భంగా తెలిపారు.మీడియా ద్వారా 2025, మార్చి 31లోపు రెగ్యులరైజే షన్ చార్జీలు చెల్లించిన అభ్యర్థు లకు 25శాతం రాయితీ లభిస్తుందని ప్రచారం కల్పించాలన్నారు.మునిసిపల్ కమీషనర్లు, ఎల్టీపీ(లైసెన్సింగ్ సర్వేయర్లు, ప్లానర్లు)లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అవగాహన సమావేశాలు ప్రతి మునిసిపల్, మండల, నిర్వహించాలని ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో ప్రజలకు ఈ సమాచారాన్ని త్వరగా చేరవేసేలా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ల్యాండ్ డెవలపర్లు, ప్లానర్స్ తో మాట్లాడి వారి సందేహాలను సంబంధిత అధికారులతో నివృత్తి కలిగించారు.ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సాయిరాం జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ మహబూబాబాద్ తొర్రూరు మరిపెడ డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, ల్యాండ్ డెవలపర్స్ ప్లానర్స్ లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అసాంఘిక కార్యక్రమాలు

## - మందు సీసాల దర్శనం
## - సమయపాలన పాటించని ప్రభుత్వ డాక్టర్లు
## - పర్యవేక్షణ చేయని ఆసుపత్రి సూపర్డెంట్ ను , సూపర్వైజింగ్ చేయని హెల్త్ ఇన్స్పెక్టర్ లను వెంటనే సస్పెండ్ చేయాలి
## - జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని డిమాండ్
## - బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లాఅధ్యక్షుడు మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 9,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రతినిత్యం రోగులతో కిటకిటలాడే ప్రదేశంలో బీరు సీసాలతో, మందు బాటిల్లతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ఆసుపత్రికి వెళ్ళగానే హాస్పిటల్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి కాంటీన్ వద్దగల చెత్తబుట్టలలో బీరు సీసాలు దర్శనమిచ్చాయి. నిత్యం రోగులతో కిటకిటలాడే ఆసుపత్రులో పరిశుభ్రంగా ఉండాల్సిన ప్రదేశాలలో మందు సీసాలు దర్శనమిస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో గతంలో కూడా ఆసుపత్రి సూపరిండెండెంట్ దృష్టికి వెళ్లిన కూడా పట్టించుకోవడం లేదు. హెల్త్ ఇన్స్పెక్టర్ ఎటువంటి



సూపర్వైసింగ్ చేయడం లేదని అన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో పనిచేసే కొంతమంది డ్యూటీ డాక్టర్లు సమయపాలన పాటించకుండా రోగులకు అందుబాటులో ఉ ఒడకుండా కేవలం తమ హాజరు వేసుకోవడం కోసమే బయోమెట్రిక్ లో హాజరు వేసుకుని తిరిగి తమ తమ ప్రైవేటు క్లినిక్లలో వెళ్లిపోతున్నారని అన్నారు. వారు కేవలం తమకు రావాల్సిన నెల జీతం వస్తే చాలని అనుకుంటున్నారని అన్నారు. ఈ విషయంపై కూడా గతంలో చాలా సార్లుగా ఎల్ హెచ్ పి



ఎస్ జిల్లా కమిటీ ఆసుపత్రి సూపరిండెంట్ కు జిల్లా కలెక్టర్ కు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నీ పర్యవేక్షణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పదుల సంఖ్యలో వినతి పత్రం అందజేసిన కూడా ఎటువంటి పర్యవేక్షణలు చేయడం లేదు. గతంలో తప్పు చేసిన, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇంకా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో రోగులు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ ఎటువంటి పర్యవేక్షణలు చేయని ఆసుపత్రి సూపరిండెంట్ హెల్త్ ఇన్స్పెక్టర్ లను వెంటనే సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. లేనియెడల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ముందు 1000 మందితోని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ధరావత్ హాతిరాం నాయక్ పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించాలి

## - మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) మార్చి 9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా స్టాపర్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులలో అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత సమయం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, క్రింది స్థాయి నుండి ఉన్నత అధికారుల వరకు ప్రతి పనిని పరిశీలించాలని సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న పనితో పాటు జిల్లా స్థాయిలో చేపడుతున్న పనులను సంబంధిత అధికారులు నిత్యం పరిశీలించి నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి 100 కిలోమీటర్లు ఉండటం పాటు, గోదావరి పరిహక ప్రాంతం 100 కిలోమీటర్లు ఉందని, పలు ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్







అండ్ బి, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల నుండి చేపట్టిన పనులను నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా సంబంధిత అధికారులు ముందస్తు ప్రాణాలిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని దానికి అనుగుణంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, సాగు నీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఐటీడీఏ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న మహా మేడారం జాతరను పురస్కరించుకొని చేపట్టనున్న పనులపై అధికారులు అంచనాలు తయారు చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పలు రకాల పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయని పక్షంలో చర్యలు తప్పవని, ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రి తెలిపారు. వేసవి కాలం మూసే వరకు జిల్లాలోని పలు గ్రామాలకు పలు శాఖల ద్వారా చేపట్టిన పనులను రెండు నెలల కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మంచి నీటిని సరఫరా చేసే ట్యాంకులను శుభ్రం చేయాలని, గ్రామాలలోని చెరువు కుంటలలో నీరు లేని సమయంలో వాటికి అవసరమైన మరమ్మతులను చేపట్టాలని, ప్రతి చెరువు కుంటను సాగునీరు, త్రాగునీరుకు అనుకూలంగా ఉండే విధంగా పనులు చేయాలని మంత్రి అన్నారు.ఈ సమావేశం లో ఆర్ డి ఓ వెంకటేష్, ఆర్ అండ్ బి, పి.ఆర్, ట్రైబల్ వెల్ఫేర్, నేషనల్ హైవే, ఆర్ డ బ్లు ఎస్, ఇరిగేషన్ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం

సంస్థాన్ నారాయణపురం,పల్లగట్టు తండా,మార్చ్09,(నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీ ఎస్ నిధులనుండి 6 ఆరు లక్షల రూపాయలతో సిసి రోడ్డులో పనులను పల్లగట్టు తండాలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పల్లగట్టు తండా మాజీ సర్పంచ్ కిషన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భిక్షునాయక్ నాయక్,వార్డు మెంబర్ ర్మ,దేవా,గోవర్ధన్,చినవశీయ,సీతారాం,తండా పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 100 కేజీల బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్

## సుర్వి నరసింహ గౌడ్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్లసింగారం గ్రామం 2వ వార్డు నివాసి బొంగు లలిత ఇటీవల మృతి చెందారు. ఆదివారం తాళ్ల సింగారం మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబానికి 100 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం,బొంగు లక్ష్మయ్య,సుక్క కృష్ణ,సుర్వి మహేష్ గౌడ్,దొనకొండ చింటు,బొంగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్లో మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ గోపాల్ రావు జన్మదిన వేడుకలు

ఆలేరు మార్చి 9 (నిజం చెపుతాం) దీన శరణ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ టి.గోపాలరావు ఐఏఎస్ 75వ పుట్టినరోజు సందర్భంగా ఆలేరు లోని స్థానిక ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో ఆదివారం నాడు దీన శరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేయడం జరిగింది.అనంతరం సంస్థ చైర్మన్ చింతల సాయిబాబా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎస్సీల కోసం ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు కలెక్టర్లు కావాలని చాలావరకు కృషి చేసిన మొట్టమొదటి వ్యక్తి,ఎంతోమందిని ఐఏఎస్ చేపించిన వ్యక్తి,దళితుల ఆశాజ్యోతి ఇప్పటికీ ఐఏఎస్ ఐపీఎస్ లకు సహాయ సహకారాలు అందజేస్తున్న గొప్ప వ్యక్తి అని,విద్యావేత్త గోపాల్ రావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సహాయ సహకారాలు అందజేసిన వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యా విషయ నిపుణులు గంగదారి శ్రావణ్ కుమార్,శ్రీరాముల లక్ష్మణ్,ఎండి.మాదర్, కే కృష్ణ స్థానిక వార్డెన్ ఆర్.శైలజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న 2000-2001 బ్యాచ్ విద్యార్థులు

## - స్నేహితురాలికి 57600/-ఆర్థిక సహాయం



చౌటుప్పల్,మార్చి 9(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారానికి చెందిన కొండ సునీత భర్త కొండ జంగయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న నారాయణపురం జెడ్పిహెచ్ఎస్ 2000-2001 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి చదువుకున్న సునీత భర్త అకాల మరణం తెలుసుకొని,వారికి ఉన్న ముగ్గురు పిల్లల భవిష్యత్తు దృష్యా ఆదివారం దేవలమ్మ నాగారం గ్రామానికి వెళ్లి సునీతను మరియు పిల్లలను పరామర్శించి,57 వేల 600 రూపాయలను సునీత కు అందజేశారు.ఈ ఆర్థిక సహాయం అందజేసిన వారిలో రమణ,మహేశ్వరి, జయ,కిషోర్,రాజు, మురళి,బాలరాజు, కిరణ్,బాలకృష్ణ,మహేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుక




తుర్కపల్లి, మార్చ్ 09(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలంలోని మాదాపురం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,మాధపురం గ్రామంతో పాటు, వివిధ గ్రామాల అభిమానులు కేక్ కట్ చేయించి గట్టు నిఖిల్ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో మమేకమై ప్రజల్లో అభిమానం పొందిన నిఖిల్ ప్రత్యేకతను,ఆయన పనితీరును ప్రేమతో గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామస్థులు,శ్రేయోభిలాషులు,తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా దివ్య విమాన రథోత్సవం..



- తిరుమాడ వీధుల్లో విహరించిన కళ్యాణమూర్తులు
- ఉదయం గరుడ వాహనంపై శ్రీ





## మహావిష్ణువుగా ఊరేగిన స్వామి, అమ్మవారు

యాదగిరిగుట్ట,మార్చి9(నిజంచెపుతాం) యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణ వైభవంగా జరగగా శనివారం ఉదయం నిత్యరాధనల అనంతరం వారిని గరుడ వాహనంపై మహావిష్ణు అలంకారంలో సేవలో మాడవీధుల్లో ఊరేగించారు. ఆలయ తూర్పు రాజగోపురం ముందు సేవను వేంచేపు చేసి వేద పారాయణం పఠించారు. అనంతరం అలంకార విశిష్టతను ప్రధాన అర్చకులు వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో భాస్కరరావు, ప్రధానార్చకులు నల్లంతీగలు లక్ష్మీనరసింహ చార్యులు,కాండూరి వెంకటాచార్యులు, అర్చకులు, ఆర్ పి ఎఫ్ ఆర్ ఐ శేషగిరిరావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. దివ్య విమాన రథంపై... సాయంత్రం ఆలయంలో నిత్యారాధనలు జరిపించిన అనంతరం చతుస్థానార్చనలు, మండపారాధనలు, మూలమంత్ర జపములు, ద్వారా తోరణ పూజలు, దివ్య ప్రబంధ పారాయణాలు, మహామంత్ర పుష్ప పాఠనాధులు, పురాణ, ఇతిహాస, విజ్ఞాపనలు నిర్వహించారు. అనంతరం రథంగా హెూమం, రథ బలి, ఉత్సవమూర్తుల అలంకార సేవ ఊరేగింపు గావించారు. రాత్రి స్వామి వారిని ఆలయ మాడవీధుల్లో దివ్య విమాన రథంపై ఊరేగించారు.రథోత్సవ సమయంలో కొండ పైన అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఎండిన పంట పొలాలను సందర్శించిన బిజెపి నాయకులు

## - రైతులకు తక్షణమే నష్టపరిహారం అందివ్వాలి

చౌటుప్పల్,మార్చి 9(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలం మందోల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఎండిన వరి పంటలను ఆదివారం బిజెపి నాయకులు సందర్శించారురైతులు వల్లూరి శ్రీను, వల్లూరి వెంకటయ్య, నెట్టు లింగయ్య,వల్లూరి శ్రీశైలం గార్ల వరి పంట భూగర్భ జలాలు అడుగంటడంతో ఎండిపోతున్న పంటలను గొర్రెలు , మేకలు మేపుచున్నారు. కొద్ది దూరంలో పిలాయిపెల్లి మూసి కాలువ వెళ్లుచున్నా,ఈ రైతులకు ఉపయోగం లేకుండా పోయిందనిస్థానిక అధికారులు మండలంలోని అన్ని గ్రామాలలో ఎండుచున్న వరి పంటలను సందర్శించి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేయాలన్నారు. రైతులకు నష్టపరిహారము అందించాలని భారతీయ జనతా పార్టీ నేతలు డిమాండ్ చేశారు. కిలోమీటర్ దూరం నుండే మూసి పిలాయిపెల్లి కాలువ నీటిని ఈ గ్రామ రైతులకు తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.వెంటనే ఆ ప్రాంతానికి సాగునీరు అందించనట్లయితే రైతులు ఇంకా





నష్టపోయే ప్రమాదం ఉన్నదని, తక్షణమే యుద్ధ ప్రాతిపతకన ప్రత్యామ్నాయ%శీ% ఆలోచించాలని కోరారు. 6 గ్యారంటీలు 420 హామీలను ఎలాగూ నెరవేర్చలేకపోయారు, కనీసం రైతులని ఆదుకునే ఆలోచన చేయాలని ఈ తెలంగాణ ప్రగల్బాల ప్రభుత్వానికి బిజెపి నాయకులు పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ పర్యటనలో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్,నాయకులు ఊడుగు యాదయ్య గౌడ్, చినుకని మల్లేశం యాదవ్,కట్ట కృష్ణ, ఆధారపు సత్తయ్య, కాయితి ముత్యాలు, తేలు కుంట్ల శ్రీధర్, పబ్బు వంశీ, బాతరాజు సైదులు, వికాస్ తదితరులు పాల్గొన్నారు.నా

# రత్నాల,ఈదుల వాగు లపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి

## - సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలి.
## - కల్లూరి మల్లేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

ఆలేరు మార్చి 9 (నిజం చెపుతాం)ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరుబాట సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని ఈదుల వాగు మరియు రత్నాల వాగులను పరిశీలించారు.ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంగా ఉన్నటువంటి పట్టణంలో ఆలేరు బహదూర్ పేట మధ్యలో రత్నాల వాగు,ఈదుల వాగులపై లో లెవెల్ కల్వర్టుల వలన వర్షాకాలంలో ఏ కొంచెం వరద వచ్చినా ఆలేరు నుండి మోటకొండూరు ఇతర మండలాలకు ప్రయాణం నిలిచిపోతుందని వెంటనే ఈదుల వాగు రత్నాల వాగులపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని పోరుబాట సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఆలేరు పట్టణం నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ వర్షాకాలం వస్తే జాతీయ రహదారి తప్ప ఇతర మండలాల తో సంబంధాలు లేకుండా వరద దిగ్బంధనంలో పట్టణం ఉంటుందని వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి సమస్యను పరిష్కరించాలని అన్నారు.అనంతరం పట్టణంలో గత మూడు సంవత్సరాల క్రితం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపడుతున్న సమీకృత కూరగాయల మార్కెట్ ను పరిశీలించి వారు మాట్లాడుతూ కోట్లాది రూపాయల ప్రజాధనం పెట్టి మార్కెట్ను పూర్తి చేయకపోవడం వల్ల సంవత్సరాల తరబడి ఉన్న కట్టడాలు శిధిలావస్థకు చేరే పరిస్థితి వస్తుందని ఆలేరు పట్టణ ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అసంపూర్తి నిర్మాణాలతో ఉన్న మార్కెట్ పరిసరాలను పరిశీలించి మార్కెట్ నిర్మాణం పూర్తి చేయడం కొరకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే స్పందించాలని డిమాండ్




చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నాయకులు మొరిగాడి రమేష్,మోరిగాడి చంద్రశేఖర్,వడ్డేమాన్ బాలరాజు,రాజేష్,మోరిగాడి లక్ష్మణ్,గనగాని రాజు,సాయిని కళ్యాణ్,సకినాల సిద్ధిరాములు,వెంకటేశం,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ ఉద్యమ నేత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగించాలి

ఆలేరు మార్చి 9 (నిజం చెపుతాం)విప్లవ మేధావి ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న 9వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆలేరు కార్యాలయంలో కామ్రేడ్ రవన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్లెపు అడవయ్య మరియు బేజాడి కుమార్ లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పిండి ప్రోలు గ్రామంలో పుట్టి విద్యార్థి దశలోనే తిరుమలాయ పాలెం మండలంలో భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడారని,ఈ దేశంలో ఉన్నటువంటి అర్ధ వలస,అర్ధ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి ఆ స్థానంలో వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకుని కార్మిక వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించి అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాయే సరియైన మార్గమని,అది ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత అవగాహనతోనే వీలవుతుందని 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడు.గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు లక్షలాది ఎకరాలు భూములు పంచడం జరిగింది అన్నారు.అంతే కాక దేశంలో ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలు పరిష్కారం కావాలంటే పార్టీకి




ప్రజా సంఘాలు ఉండాలని ప్రజా సంఘాలు పెట్టి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి విద్యా,వైద్యం,పంటలకు గిట్టుబాటు ధరలు,విద్యారంగ సమస్యలు,కార్మిక సమస్యలు,భూ సమస్యలు తాగునీటి కోసం,సాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణం కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సి.పీ.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిరబోయిన రాజయ్య,బర్మ బాబు,పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత,పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్,తమ్ముడి అంజయ్య,చిరబోయిన కొమురయ్య,చకిలం కుమారస్వామి,ఇక్కిరి బీరయ్య,వంగాల మధుసూదన్ రెడ్డి,చీర బోయిన బాలయ్య,పీ.డి.ఎస్.యు నాయకులు ఆర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిని కూల్చారు... పనులు మరిచారు

**-5 నెలలు గడుస్తున్న ప్రారంభం కానీ పనులు**
**-గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**
**-సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్**
**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు**



యాదగిరిగుట్ట,మార్చి (నిజంచెపుతాం) ఆగ మేఘాల మీద గుడిని కూల్చారు,పనులు మరిచారు.వివరాల్లోకి వెళ్తే మండలంలో ని సాధువెల్లి గ్రామంలో అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయం నూతన గుడి నిర్మాణానికి దేవాదాయ ధర్మదాయ శాఖ ద్వారా రూ.40 లక్షలు మంజూరు అయ్యాయి. కొత్త దేవాలయం నిర్మిస్తామని చెప్పి పాత ఆలయాన్ని కూల్చేసి గత ఏడాది నవంబర్ 25న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేయించారు. శంకుస్థాపన చేసి 5 నెలలు గడుస్తున్నప్పటికీ సదురు కాంట్రాక్టర్ పనులు మాత్రం ప్రారంభించడం లేదు. శని, మంగళవారంలో గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారు. కానీ గుడి కూల్చివేయడంతో భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు అయిన దేవాలయ కమిటీ సభ్యులు ఆగం మేఘాల మీద పాత గుడిని కూల్చేసి నూతన గుడి పునర్నిర్మాణానికి కాంట్రాక్టర్ పై ఒత్తిడి తేవడంలో తాత్సరం చేయడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నిర్మాణం పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. వారం రోజుల్లో ఒక పనులు ప్రారంభించని, పక్షంలో భక్తులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలను కలుస్తామని తెలిపారు. గుడి నిర్మాణం త్వరగా చేపట్టాలి శివాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం పనులు త్వరగా ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తేవాలని, పాత గుడి కూల్చి వేయడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పునర్నిర్మాణం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ పై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.– దొంకెన గణేష్ గౌడ్ భక్తుడు సాదువెల్లి

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలి



**- అరుణాచలం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన**
**- కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,మార్చి09,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కావాలని కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండలం సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి అరుణాచలంలో దైవదర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం,మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్న అది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో సాధ్యమని ఇప్పటికే నియోజకవర్గంలో తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకై హెల్త్ క్యాంపులను,ఐ క్యాంపులను నిర్వహిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అటువంటి వ్యక్తికి మంత్రి పదవి వచ్చినట్లయితే రాష్ట్రం,నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన సేవలను చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామి అనుగ్రహముతో గ్రామ ప్రజలు సుఖంగా ఉండాలి... వేముల వీరేశం

**- ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలి**
**- ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత**



నకిరేకల్ మార్చి 9( నిజం చెప్తాం )"తిరుమలనాథ స్వామి" అనుగ్రహముతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం రోజు చిట్యాల మండలం, పెద్దకాపర్తి గ్రామంలో "తిరుమలనాథ స్వామి" బ్రహ్మోత్సవాల సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి స్వామి వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని,దైవ చింతనతోనె మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండేలా దేవుని ఆశీస్సులు మీపై ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.అనంతరం 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చిట్యాల, నార్కపల్లి, కట్టంగూరు మండలాలలో వివిధ శుభకార్యాలలో పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల బ్యాంకు రుణాల మాఫీ సీఎం రేవంత్ రెడ్డికి

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు**
**- పద్మశాలి నాయకులు కృష్ణ సింగం నేత**



సంస్థాన్ నారాయణపురం,మార్చ్09,(నిజం చెపుతాం):చేనేత కార్మికుల బ్యాంకు రుణాల మాఫీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.మొత్తం చేనేత కార్మికుల రుణాలు 33 కోట్ల రూపాయల రుణాల మాఫీకి ఆమోదం తెలియజేసింది.ఈ యొక్క ఆమోదానికి సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు పద్మశాలి నాయకులు సింగం కృష్ణ.ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, తదితరులు,పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 09 (నిజం చెపుతాం)నేడు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం సింగాపురం గ్రామానికి చెందిన యాబైగూడెం రాంరెడ్డి గారి కుమారుడు ( శశిధర్ రెడ్డి వెడ్స్ సాత్విక ) ల యస్.వి. ఈవెంట్ హాల్ కృష్ణ రివర్ రోడ్ గద్వాల లో వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాచాల యుగంధర్ గౌడ్ మార్నింగ్ వాక్..

**- అభయ అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**
**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 09 (నిజం చెపుతాం)మదనాపూర్ మండల ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాచాల చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమం ఆదివారం మదనాపూర్ మండల కేంద్రంలో ప్రారంభమైంది.అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో కలిసి సంత సాగే స్థలాన్ని, రైల్వే స్టేషన్, ఊకచెట్టు వాగు, మార్కెట్ యార్డు తదితర ప్రాంతాలను పరిశీలిస్తూ మార్నింగ్ వాక్ చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే ఏకైక లక్ష్యంతో మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టామన్నారు.పూర్వం రెండవ బొంబాయిగా ప్రసిద్ధి గాంచిన మదనాపూర్ నేడు కనీస సౌకర్యాలకు కూడా నోచుకోకపోవడం బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు.మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోవటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు.ఊకచెట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో వచ్చే వర్షాకాలం ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు.ఇక్కడి రైల్వే స్టేషన్లో చాలవరకు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగడం లేదని, ఈవిషయమై ఎన్నో సార్లు రైల్వే అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఏ ప్రయోజనం లేకుండా పోయిందని, ఈవిషయంపై స్థానిక ఎంపీ దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం, రైల్వే బోర్డు అధికారులతో మాట్లాడి అన్ని రైళ్లు ఆగేలా కృషి చేయాలన్నారు.మండల కేంద్రంలో ప్రత్యేకంగా సంతకు స్థలం కేటాయించకపోవడంతో రోడ్డుమీదనే అమ్మకాలు సాగిస్తున్నారని, దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, సంత జరిగే సోమవారం రోజు బస్సులు లోపలికి వచ్చే అవకాశం లేకవడంతో బయట నుంచే వెళుతున్నాయని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంతకు ప్రత్యేక స్థలం కేటాయించాలని కోరారు.మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని, అప్పటివరకు కనీసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం వాటికి స్వంత భవనాలు నిర్మించకుండా విస్మరించిందని, ప్రజా ప్రభుత్వంలో నైనా వీలైనంత త్వరగా వాటికి స్వంత భవనాలు నిర్మించాలని కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని, మార్కెట్ యార్డు స్థలం చాలా వరకు కబ్జాకు గురైందని, సరిహద్దుకు వెంటనే కంచె ఏర్పాటు చేసి కబ్జా కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఏనుకుంట రిజర్వాయర్ కింద చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, కాలువ మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొన్నూరు గూడూషా, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ స్వప్న యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ రజక, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, పెద్దమందడి మండల అధ్యక్షులు రమేష్ సాగర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తెలుగు నాగరాజు,పెబ్బేరు గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరు పవన్ సాయి హాస్పిటల్



నకిరేకల్ మార్చి 9 ( నిజం చెప్తాం ) కార్పొరేట్ హాస్పిటల్స్ లో లక్షల్లో ఆయ్యే వైద్య ఖర్చు %హదీ% నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిది రాక్ టౌన్ కాలనీ లో పవన్ సాయి హాస్పిటల్ లో అతీతక్కువ ఖర్చుతో జనహృదయ నేత మేనేజింగ్ డైరెక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ సారథ్యంలో ఆత్మకూర్ (%ూ%)మండలం ఏపూర్ గ్రామానికి చెందిన సానబోయిన మల్లయ్య కు లివర్ ఇన్ఫెక్షన్ తో తీసుకెళ్లగా %×జఖ% ఉంచి కడుపులోనుండి దాదాపు రెండు లీటర్ల చీము తీయడం జరిగింది 15 రోజులు హాస్పిటల్ లో వైద్యం అందించి పెషేంట్ కోలుకోవడంతో ఈ రోజు డిస్టర్బ్ చేయడంతో విశాల హృదయ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలుపుతున్న పెషేంట్ కుటుంబ సభ్యులు

## పెద్దమందడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా యం .ఈశ్వర్

**- ప్రధాన కార్యదర్శిగా విట్ట చంద్రశేఖర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 09 (నిజం చెపుతాం) పెద్దమందడి మండల కేంద్రంలోనిప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా యం.ఈశ్వర్ (వి6 వెలుగు) ప్రధాన కార్యదర్శిగా విట్ట చంద్రశేఖర్ రెడ్డి (నమస్తే తెలంగాణ ), గౌరవ అధ్యక్షులుగా సూరంపల్లి గోపి (ఆంధ్రప్రభ ) గౌరవ సలహాదారు వెంకట్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా బండి రాజు (ఎలక్ట్రానిక్ మీడియా) ను ఎన్నుకోవడం జరిగింది, అదేవిధంగా కార్యదర్శి శివ కుమార్ చారి , కోశాధికారి ప్రవీణ్ రెడ్డి, సురేందర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు గా గోపాల్, వెంకటేష్ గౌడ్, రామ్ నరేష్, బాజ శేఖర్, గడ్డమీది రాజు, అశోక్, మన్నెం, కృష్ణ, మహేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు, అదేవిధంగా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల భద్రతలకు భరోసాగా తన సొంత డబ్బులతో జర్నలిస్టులకు ప్రీమియం కట్టిస్తానని హామీ ఇచ్చారు, నూతన కమిటీ కి పలువురు అభినందనలు తెలియజేశారు,

## విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు..

**- ఎంపీ డాక్టర్ మల్లు రవి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 09 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు నేడు జీహెూనంబర్ 56 ద్వారా 11 వేల కోట్లు నిధులను విడుదల చేస్తూ ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి.

# మహిళా దినోత్సవ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానించారు

### - బిజెపి పార్టీ మణుగూరు పట్టణ మాజీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలోమహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది బాపనకుంట గ్రామానికి చెందిన సింగరేణి అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ కార్మికురాలు చల్ల నరసమ్మ కి బీర జయ హర్షిని ని శాలువాతో సత్కరించడం జరిగిందిఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మణుగూరు పట్టణ మాజీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహిళలను ఆర్థికంగా రాజకీయంగా నిలబెట్టాలన్నదే ప్రధాని నరేంద్ర మోడీ ఆశ ఆకాంక్ష ప్రతి మహిళలో భారతమాతను చూసుకునే గొప్ప పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు భారత ప్రధాని నరేంద్ర మోడీ మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని మహిళలకు చట్టసభలలో 33% రిజర్వేషన్ కల్పించడం ఘనత నరేంద్ర మోడీ దేనని మరియు మహిళలను ఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో లక్పత్ దీదీ పథకాన్ని ప్రారంభించడం జరిగింది భారత రాష్ట్రపతిగా ఒక ఆదివాసి మహిళను దేశ ఆర్థిక మంత్రిగా నిర్మల సీతారామన్ ని నియమించడం భారతీయ జనతా పార్టీ మహిళలపై ఎంత విశ్వాసంతో ఉన్నది అనేది అర్థమవుతుంది మహిళలను భారతమాతగా గౌరవించే పార్టీ కేవలం భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భారతీయ జనతా పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బిరా రమేష్. గుంటక వెంకటేశ్వర్లు.భోగ వెంకట్. వాకపల్లి ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

# చలో పిఠాపురం మధిర అసెంబ్లీ జనసేన పార్టీ పోస్టర్ ఆవిష్కరణ

### - సామినేని ఉదయభాను చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ




బోనకల్, మార్చి 9, నిజం చెపుతాం మధిర జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తాళ్లూరు డేవిడ్ మాట్లాడుతూ . మధిర నియోజకవర్గం లో ఉన్నటువంటి పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు సానుభూతిపరులు పిఠాపురంలో జరగబోయే ఆవిర్భావ సభకు వచ్చి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగిందిలి . ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ భద్ర, ఎర్రుపాలెం మండల కోఆర్డినేటర్ మిర్యాల నాగేశ్వరావు , మధిర మండల నాయకులు పగడాల పవన్, చింతకాని మండల నాయకులు ఎస్కే హమీద్,బోనకల్ మండల నాయకులు ఎస్కే సుభాని, రాజశేఖర్,సంఘపు నరేంద్ర, మోషే,ఎస్ కే నజీర్, తదితరులు పాల్గొన్నారు.లి

# మరీదు మాధవికి ఘన నివాళి

### - నివాళులర్పించిన తెదేపా నాయకులు.



బోనకల్ : మార్చి 9 నిజం చెపుతాం: మండల పరిధిలోని అల్ల పాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త మరీదు మాధవి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మాధవి మృతదేహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.. నివాళులర్పించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు బరకయ్య, గ్రామ కార్యదర్శి తాళ్లూరి కోటేశ్వరరావు, రైతు విభాగం బొమ్మగాని సాంబయ్య, తాళ్లూరి పిచ్చయ్య,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# బోనకల్ మండల విద్యుత్ శాఖ ప్రకటన

బోనకల్ మార్చి 9, నిజం చెపుతాం బోనకల్ మండలంలోని అన్ని గ్రామాలలోని గృహ , వ్యవసాయ విద్యుత్ వినియోగదారులందరికీ సోలార్ విద్యుత్ అందించే క్రమంలో భాగంగా విద్యుత్ శాఖ బృందం ప్రతి గ్రామంలోనూ లబ్ధిదారుల ఎంపికపై సర్వే నిర్వహిస్తున్నది. ఈ లబ్ధిదారుల సర్వే ఎంపిక కార్యక్రమం బుధవారం వరకు కొనసాగనున్నది. కావున మీ గ్రామంలోనే సర్వే నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించి, మీ వివరాలతో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని బోనకల్ మండల విద్యుత్ శాఖ ఏఈ మనోహర్ తెలియజేస్తున్నారు.

# సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం పై మహిళలు ఉద్యమించాలి

### - పి ఓ డబ్ల్యు రాష్ట్ర నేత అందే మంగ పిలుపు

భద్రాచలం మార్చి 9( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహిళలంతా సామాజిక రాజకీయ ఆర్థిక సమానత్వం పై ఉద్యమించాలని మహిళల పై జరుగుతున్న హింసలను తిప్పి కొట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ పిలుపునిచ్చారు. పి ఓ డబ్ల్యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం భద్రాచలం లోని గిరిజన అభ్యుదయ భవన్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు కప్పల సూర్యకాంతం అధ్యక్షతన జరిగింది. అనంతరం అందే మంగ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక వేడుక కాదని అది ఒక సెలవు దినం కాదని దాని వెనక ఒక కన్నీటి చరిత్ర ఉందని ఈనాటి మహిళా లోకం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. నాడు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మొత్తం దెబ్బతిని పరిశ్రమలకు పనికి వెళ్లిన వారిని శ్రమ దోపిడి చేసి విశ్రాంతి తీసుకుంటే కూడా వేతనం కట్ చేసి ఇచ్చేవారని ఈ శ్రమ దోబడి నుండి పుట్టిన పోరాట ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని వారన్నారు. మహిళలు ప్రపంచ వ్యాప్తంగా శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఆడవారి ఓటు హక్కు కోసం, పని సమయం కోసం, మహిళా చట్టాల కోసం అనేక ఉద్యమాలు చేశారని వారు గుర్తు చేశారు. ఈనాడు మహిళలు కార్మికులు శ్రామికులు అనుభవిస్తున్న చట్టాలు ఏవైతే ఉన్నాయో ఆనాడు మహిళా పోరాటాల ద్వారాసాధించుకున్నాయని వారన్నారు. నేడు అనేక చట్టాలు వచ్చినప్పటికీ ఇంకా శ్రమ దోపిడీ జరుగుతుందని పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని వారన్నారు శ్రమించే కార్మికులకు వారి శ్రమను గుర్తించకుండా ప్రభుత్వ ఫ్రీ పథకాలతో వారి శ్రమను పక్కదోవ పట్టిస్తున్నారని వారు అన్నారు. మరోపక్క మణిపూర్ ఛత్తీస్గఢ్ జార?ండ్ లాంటి రాష్ట్రాలలో మహిళలను అర్ధనగ్నంగా ఊరేగిస్తూ హింసిస్తూ నడిరోడ్డు పై హత్య చేస్తున్నారని వారన్నారు. ఆదివాసి గ్రామాలలో ఆపరేషన్ కగార్ పేరుతో మహిళలని ఊచ కోత కోస్తున్నారని వారన్నారు ఈ నిర్బంధాలపై వారి హక్కులపై ప్రశ్నించే మహిళ నేతలను విద్యావంతులను ఊపా, టాడా, రాజ ద్రోహం, అర్బన్ నక్సలైట్ ల పేరుతో కేసులు నమోదు చేస్తూ జైల్లో నిర్బంధిస్తున్నారని వారు అన్నారు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్ర మనకి ఒక స్ఫూర్తి కావాలని ఆస్ఫూర్తితో మన హక్కులను మనం కాపాడుకోవాలని వారన్నారు. పోరాడండి ఏది రాదని పోరాటమే ప్రతిదానికి ఒక మెట్టుగా ఉండాలని వారు అన్నారు. ఈనాడు సింగరేణి మరియు ఇతర పారిశ్రామిక రంగాలు అనేక లాభాల్లో ఉండటానికి కారణం మహిళల శ్రమ ఉందన్న విషయాన్ని ఈ యజమాన్యాలు గుర్తించాలని, ప్రభుత్వాలు తెలుసుకోవాలని వారన్నారు. చట్ట సభలలో కూడా మహిళలకు సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించాలని ఆమె 77 ఏళ్ల స్వతంత్ర భారతంలో మహిళను ఒక అంగడి సరుకుగా వ్యాపార సరుకుగా చూస్తున్నారని ఇది తక్షణమే నిలిపివేయాలని ఆమె హెచ్చరించారు. అందుకే నిజమైన మహిళా దినోత్సవం అంటే కష్టానికి తగ్గ ఫలితం వచ్చిన రోజు మాత్రమే అని వచ్చిన లాభాలలో శ్రామికులకు వాటా ఇచ్చిన రోజేనని వారన్నారు




ఈనాడు భూమి నుండి దివి వరకు జరిగే ప్రతి పనిలో మహిళల శ్రమ కూడా ఉందని గుర్తించాలని వారు అన్నారు.జరుగుతున్న నిర్బంధాలపై జరుగుతున్న శ్రమ దోపిడి పై మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని మన హక్కుల కోసం నిలబడాలని వారు గుర్తు చేశారు.ఈ మహిళా దినోత్సవం సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్, పి ఓ డబ్ల్యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి సున్న%శీ% భూలక్ష్మి, అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి జక్కం కొండలరావు, ఎమ్మార్పీఎస్ మండల నాయకురాలు లతా, పి ఓ డబ్ల్యు జిల్లా డివిజన్ మండల నాయకులు ఇర్ప సమ్మక్క, కారం శ్రీదేవి,కోట నాగమణి,రజిని, ఆదిలక్ష్మి, రాజమ్మ,కమల తదితరులు పాల్గొన్నారు.

# దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.....!

భద్రాచలం మార్చి 9 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా మహిళల ఆటపాటలతో ఉత్సాహభరిత వాతావరణం లో కొనసాగాయి. ముందుగా జ్యోతి ప్రజ్వాలను జాతీయ అధ్యక్షులు బివి రాజు జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆటపాటలతో మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా 60 సంవత్సరాలు నిండిన మహిళ మూర్తులను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతరం పూజల లక్ష్మీ అధ్యక్షతన జరిగిన మహిళా ప్రతినిధుల సభలో జాతీయ అధ్యక్షులు బివి రాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకీ పెరిగిపోతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని అదేవిధంగా మహిళా సాధికారికత కోసం అనేక రూపాలలో సహాయ సహకారాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రధానంగా ఒంటరి మహిళలకు అండగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నిలిచి వారి సమస్యలపై వీలైనంతవరకు పనిచేస్తుందని తెలిపారు. మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించడంతోపాటు అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు అయిన పూజల లక్ష్మి సంఘాన్ని బలోపేతం చేయడానికి శక్తివంచన లేఖన కృషి చేస్తుందని ఆమె బాటలో మహిళలందరూ పైనుంచి సంఘం అభివృద్ధికి పాటుపడాలని మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరూ సుఖ సంతోషాలతో గడపాలని ఉద్దేశంతో దిశ ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని ఆటపాటలతో



ఉత్సాహంగా గడిపారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు అయిన పూజ లక్ష్మికి జ్ఞాపక బివి రాజు అందించారు.

# కారు అద్దాలను ధ్వంసం చేసిన దుండగులు

### - కక్షపూరితంగా దుండగులు రాళ్లతోని కర్రలతోని పగలగొట్టినట్లు, ఆరోపణ
### - దొంగతనం యత్నం విఫలం అవ్వడంతో పరారీ

బోనకల్ మార్చి 9: నిజం చెపుతాం:పార్కింగ్ చేసి ఉన్న వేగనార్ కారు యొక్క అద్దాలను ఆదివారం కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పెద్దబీరవల్లి గ్రామంలో దైవ సేవకుడు వాకదాని పుల్లారావు(దేవరాజ్ )బీసీ కాలనీలో చర్చి ముందు కారు పెట్టి ఆదివారం కావడంతో సంఘస్తులతో కలిసి ప్రార్థనలో నిమగ్నమయ్యారు,ప్రార్థన పూర్తిచేసుకున్న,తరువాత కారు వద్దకు వచ్చి చూడగానే కారు యొక్క వెనక భాగంలో ఉన్న అద్దం పూర్తిగా పగలగొట్టనట్లు గమనించారు,కారు అద్దాలు కక్షపూరితంగా దుండగులు ఉద్దేశపూర్వకంగానే రాళ్లతోని కర్రలతోని పగలగొట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అద్దం విలువ సుమారు 40 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు,ఈ విధమైనటువంటి దాడులను సహించేది లేదని,ఇలాంటి సంఘవిద్రోహ చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పుల్లారావు తెలిపారు,ఘటనపై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని సంఘస్తులు డిమాండ్ చేశారు.




# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

### - నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

భద్రాచలం మార్చ్ 9 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సఖి జాతీయ మహిళా మండలిఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది మహిళలే మహారాణులు. స్త్రీ లేనిదే సృష్టి లేదు. స్త్రీ లేనిదే పుట్టుక లేదు. స్త్రీ లేనిదే ప్రపంచం లేదు. స్త్రీ లేనిదే మానవ మనవడ లేదు. స్త్రీలు ఆర్థికంగా ముందుకు పోవాలని.రాజకీయ, ఆర్థిక సామాజిక ,వ్యాపార, క్రీడా రంగాలలో రాణించాలని నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆకాంక్షించారు స్త్రీలు ఆర్థికంగా ముందుకు పోగలిగినప్పుడే సమాజం దేశం ముందుకు పోతుందని, స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు పోవాలంటే ప్రభుత్వాలు సహకరించాలని నరాల సత్యనారాయణ కోరారు మహిళలకు ఇప్పటికీ ఆర్థిక స్వాతంత్రం లేదని, మహిళలకు ఇప్పటికీ సమాజంలో స్వేచ్ఛగా తిరిగే హక్కు లేదని, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మహిళలకు స్వేచ్ఛ లేదనినరాల సత్యనారాయణ తెలియజేశారు భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మహిళలపై మానభంగాలు, అత్యాచారాలు, యాసిడ్ దాడులు, సామూహిక అత్యాచారాలు, మహిళలను నిర్దాక్షిణ్యంగా చంపేయడం ఇటువంటివి తొలగిపోవాలని ప్రతి మహిళలో అమ్మను చూడాలని, అక్కను చూడాలని, చెల్లిని చూడాలని అప్పుడే మన మహిళలు సమాజంలో ముందుకు పోగలుగుతారని సఖీజాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్.చైర్మన్ నరాల సత్యనారాయణ ఆకాంక్షించారు.



# పిడమర్తి రవి ఆధ్వర్యంలో సిద్ధల తిరుమలరావు జన్మదిన వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మార్చి 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ హైదరాబాదు హైమత్ నగర్ మినర్వా హోటల్లో మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దేల తిరుమలరావు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతకోటి కరణ్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ లంజపల్లి రాంప్రసాద్ లంజపల్లి రవీందర్ సాయి కృష్ణ వెల్ఫేర్ ఆఫీసర్ ఇంద్ర కిరణ్ రవికాంత్ హరీష్ మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



## రామోజీ పల్లిలో చర్చిని సందర్శించిన జి ఎమ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచేందర్



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి మార్చ్ 09 (నిజం చెపుతాం )శంకరంపేట మండలంలోని రామోజీ పల్లి గ్రామంలో ఇటీవల నిర్మితమైన చర్చిని జి ఎమ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రార్థనలు నిర్వహించి, స్థానిక చర్చ్ పాస్టర్ చర్చి బృందం వారితో మాట్లాడారు. గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు చర్చికి తన వంతుగా సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి రాజు, ర్యాలమడుగు మాజీ ఎమ్ పి టి సి అంబ్రె నాయక్, కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, రామోజీ పల్లి బి ఆర్ ఏస్ పార్టీ నాయకులు ఉప్పరి సాయిలు, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజు, కరేగామా నాగిరెడ్డి, లడ్డు, మల్లేష్, ఉమేష్, నరేష్, సుధీర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు జి ఎమ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మచేందర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి



జనగా%శీ% జిల్లా లింగాలఘనపురం మార్చి 9 ( నిజం చెప్తాం):ఆదివారం రోజున స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం స్థానిక శాసన సభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు కడియం శ్రీహరి ఆదేశానుసారం మండలం లోని రామచంద్రగూడెం, జీడికల్, గుమ్మడవెల్లి, బండ్లగూడెం, లింగాలఘనపురం గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు (శివకుమార్) ఆధ్వర్యంలో తాజా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిసర దిలీప్ రెడ్డి , జీడికల్ దేవస్థాన చైర్మన్ మూర్తి మరియు మండల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ యువజన, మహిళా, సోషల్ మీడియా నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. అనంతరం మండల పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఒక్కో బూత్ కు ముగ్గురు ఇంచార్జి లను వేసుకుని ప్రతి బూత్ కు 150మందికి తగ్గకుండా బహిరంగ సభకు వచ్చేలా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారీగా జన సమీకరణతో వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ జిల్లా, మండల, గ్రామ పార్టీ నాయకులు,సమన్వయ కమిటీ సభ్యులు,ఆయా గ్రామశాఖ అధ్యక్షులు,యువజన నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఛావా చిత్రాన్ని తిలకించిన బిజెపి నాయకులు,శ్రేణులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చ్ 09 ( నిజం న్యూస్)హిందూ సామ్రాజ్య స్థాపన కోసం పోరాడిన ఛత్రపతి శివాజి తనయుడు షంబాజీ చరిత్రతో తెరకెక్కిన చావా చిత్రాన్ని శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ మనోహర్ థియేటర్లో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు, కార్యకర్తలు తిలకించారు. సాయంత్రం డప్పుల మోతలతో థియేటర్ కు చేరుకున్నారు. సినిమా చూసిన రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు నాగు రావు నామాజీ ,కే.రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు కె.సత్య యాదవ్ మాట్లాడుతు శంబాజీ శివాజి తరువాత హిందూ సమాజం కోసం పోరాడిన ఘట్టాలు అనిర్వచనియం అన్నారు. దేశ భక్తి హిందూ సమాజం కోసం పోరాడిన ఛత్రపతి చరిత్ర అందరికీ మార్గదర్శకం అన్నారు. ఈ సినిమాను తెరకెక్కించిన చిత్ర డైరెక్టర్,నిర్మాత చిత్ర యూనిట్ ను అభినందించారు. చిత్రాన్ని జిల్లా,నగర,మండల నాయకులు,మాజీ కౌన్సిల ర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు వందలాది మంది కార్యకర్తలు తిలకించారు.

# రాజీమార్గమే రాజ మార్గం...

**- జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ.**

**- లోక్ అదాలత్ లో 9,825 కేసులు పరిష్కారం.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చ్ 09 ( నిజం న్యూస్)రాజీమార్గమే రాజ మార్గమని, రాజిమార్గంతో ఎలాంటి కేసులైనా పరిష్కరించుకోవచ్చని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ డిఎల్ఎస్ఎ మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి వీంధ్య నాయక్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె లక్ష్మీపతి గౌడ్ ఇతర న్యాయ వాదులు కలిసి లోక్ అదాలత్ కు వచ్చిన వివిధ రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. ప్రజలు తమకు అండగా నిలిచి సహకరించాలని కోరారు. శనివారం నాటి లోక్ అదాలత్ లో నారాయణపేట జిల్లా కోర్టు పరిధిలో 9825 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించామన్నారు. జిల్లాలో 14 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల (కోస్గి, నారాయణపేట) పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారని, ఈ సందర్భంగా రాజీ అయిన వ్యక్తులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మొక్కను అందజేసి అభినందించారు. కా గా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ/- 24,08,020 ఇరవై లక్షల ఎనిమిది వేల ఇరవై రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మరియు డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి వీంధ్య నాయక్ , జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ ఇరువురు అవగాహనతో కేసులను రాజీ చేసుకుని సంతోషంగా ఉండాలని సూచించారు. లోక్ అదాలత్ మంచి అవకాశమని లోక్ అదాలత్ లో మాట్లాడుతూ చిన్నచిన్న కేసులను క్షమించి రాజీ కావడం వల్ల వారికి ఎంతో సుఖంగా సంతోషంగా ఉంటుందన్నారు. సివిల్ తదితర కేసులలో ఒకరికొకరు రాజీ కావడం వల్ల కేసులు పరిష్కారం అవుతాయని ఇద్దరూ గెలుస్తారని తెలిపారు తెలిపారు.




అనంతరం రాజీ అయినవారికి మొక్క, అవార్డును న్యాయమూర్తులు అందజేశారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. ఆర్థిక స్తోమత లేని వారి కేసులను ఉచితంగా వాదించడానికి న్యాయవాదులను నియమిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపి. బాలప్ప, న్యాయవాదులు, పోలీసులు ఇతర న్యాయవాదులు కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ..

## హిందూ ధర్మ పరిరక్షణకు కంకణ బద్దులు కావాలి

**- విహెచ్ పీ జిల్లా, పట్టణ నూతన కమిటీ ఎన్నిక.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చ్ 09 ( నిజం న్యూస్)హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలని... ప్రాంత విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నరసింహమూర్తి, ప్రాంత ఉపాధ్యక్షులు జగదీశ్వర్లు అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నారాయణపేట జిల్లా, పట్టణ విశ్వహిందూ పరిషత్ పూర్తిస్థాయి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వహిందూ పరిషత్ నారాయణపేట నూతన జిల్లా అధ్యక్షుని గా డాక్టర్ రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కన్న శివకుమార్, విభాగ కార్యదర్శిగా నరేందర్ , విభాగ్ సహ కార్యదర్శిగా లక్ష్మీనారాయణ లను అలాగే పట్టణ అధ్యక్షులుగా మురళీబట్టడ్, ప్రధాన కార్యదర్శి కడుదాస్ ప్రవీణ్, బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులుగా వడ్ల శ్రావణ్, సహ ప్రయోజక్ గా భీమేష్ నాతోపాటు మరి కొంతమంది సభ్యులతో జిల్లా పట్టణ కమిటీలను ఎన్నుకున్నారు. గో సంరక్షణ కోసం పాటుపడాలని హిందువులపై దాడులకు పాల్పడే సంఘవిద్రోహులను పారద్రోలేలా నూతనంగా ఎన్నికైన వారు నారాయణపేట జిల్లాలో హిందూ జాగృతికి, హిందూ ధార్మిక కార్యక్రమాల అభ్యున్నతి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దుర్గవాణి మాతృమండలి సభ్యులు పవిత్ర, లలిత, భాస్కర్, వందన, వైష్ణవి లతోపాటు నారాయణపేట జిల్లా పరిధిలోని ఆయా మండలాల, గ్రామాల విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పార్ట్ టైం స్వీపర్స్,రాష్ట్ర కమిటీని ఎన్నిక



హుజూర్ నగర్ మార్చి 9 నిజం చెప్పుతాం న్యూస్రా ష్ట గౌరవ అధ్యక్షులు శ్రీ ఎలగందుల శ్రీనివాస్ మరియు పెద్దల సమక్షంలో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు - పిట్టా హుస్సేన్ ( నేరేడుచర్ల బ్రాంచ్) ప్రధాన కార్యదర్శి - కస్తాల మధు (హుజూర్నగర్ బ్రాంచ్ ) ఉపాధ్యక్షులు - చింతకింది ఎల్లం (ములుగు జిల్లా) హద్నూరు అంకుష్ కుమార్ ( సంగారెడ్డి జిల్లా) కోశాధికారి - ఖమ్మంపాటి మధుసూదన్( పెన్ పహాడ్ బ్రాంచ్ ) సహాయ కార్యదర్శి - సయ్యద్ సలీం ( ఆసిఫాబాద్ జిల్లా ) చెరుకుపల్లి స్వామి (మంచిర్యాల జిల్లా) మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది

# రాష్ట్రంలో ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

హుజూర్ నగర్ మార్చి 9 నిజం చెపుతాం న్యూస్రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం లోని ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు డిమాండ్ అన్నారు. ఆదివారం హుజుర్ నగర్ టౌన్ హాల్లో జరిగిన ప్రైవేట్ టీచర్స్ సమావేశానికి ముఖ్య అధితిగా హాజరైన నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ టీచర్లకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ గతంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు రాష్ట్రంలోని ప్రైవేట్ టీచర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి మంత్రి ఉత్తమ్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రైవేట్ టీచర్స్



అసోసియేషన్ సభ్యులకు ఐడి కార్డులు అందించి అసోసియేషన్ సభ్యులనూసన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టే నాగమణి యాదవ్, జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్, జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి కృష్ణకుమారి, విజయ్ కుమార్, ప్రచార కార్యదర్శి కవిత, సహాయ కార్యదర్శులు నాగేంద్రబాబు, సునీత, వీరబాబు, కోటేశ్వరరావు అసోసియేషన్ సభ్యులు సరిత, కరుణ, పద్మావతి,నవీన్, వెంకటేశ్వర్లు, రాధిక, కోటేశ్వరి, షబానా, కృష్ణ, భవాని, ప్రశాంతి, హేమలత,శిరీష, నాగ వీర, దివ్య, రుకాసన, ఉమామహేశ్వరి, రమణ, శృతి, నాగలక్ష్మి, నవీన్ కుమార్. సోనియా, పుష్ప, వరలక్ష్మి, రాహుల్, వినోద, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్య వైశ్య నాయకుడు బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాశీ సమారాధన

కోదాడ రూరల్ న్యూస్ మార్చి 09( నిజం చెపుతాం )పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు బండారు శ్రీనివాస రావు ఝాన్సీ లక్ష్మి లు ఇటీవల కాలంలో కశీ,ప్రయాగ,అయోధ్య,కుంభమేళా సందర్శించి స్వామి వారిని దర్శించుకొని కోదాడ విచ్చేసిన తర్వాత భవాని నగర్ లోని తన గృహంలో ఆదివారం కాశీ సమారాధన కార్యక్రమం చేసి బంధు మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రసాదం పంపిణీ చేసి ఆతిధ్యం ఏర్పాటు చేశారు. అర్య వైశ్యులు రాయపూడి వెంకట నారాయణ, కాళంగి వెంకటేశ్వర్లు, ఆదారపు మధు, తూములూరి ఉపేందర్, పలువురు వాసవి క్లబ్ బాధ్యులు జగిని ప్రసాద్, చల్లా లక్ష్మి నరసయ్య, పైడిమర్రి సతీష్, ఇమ్మడి సతీష్ బాబు, దేవరశెట్టి



శంకర్, సేకు రమేష్, పత్తి నరేందర్, శ్రీరంగం లక్ష్మణ్, నాగుబండి పురుషోత్తం, సేకు శ్రీనివాస రావు, పైడిమర్రి రామారావు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

**- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- మాజీ సర్పంచ్ రూప్లా నాయక్,జనసేన నాయకులు రాజు నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**



కేశంపేట మార్చి 9(నిజం చెపుతాం) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం: కొలిచే భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆదివారం కేశంపేట మండలం బైర్కాన్ పల్లి గ్రామంలో 300ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు యాదవ్



తుంగతుర్తి మార్చు 9 నిజం చెపుతాం తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కొండా పద్మ సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 31,000 వేల రూపాయలు చెక్కును ఆదివారంఅందజేయడం జరిగింది పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండా రాజు, నారాయణదాసు వెంకన్న, సందు వంశీ, రంజిత్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమా

కోదాడ రూరల్ న్యూస్, మార్చి 09 ( నిజం చెపుతాం ) తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలిగా కోదాడ పట్టణానికి చెందిన గరినే ఉమామహేశ్వరి ఏకగ్రీవంగా నియమితులైనట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయంగా, ఆర్యవైశ్య సామాజికపరంగా నియోజకవర్గంలో గుర్తింపు ఉన్న వైశ్యరత్న గరినే కోటేశ్వరరావు కోడలైన ఉమామహేశ్వరికి జిల్లా స్థాయి అవకాశం రావడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని, మహాసభ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా తెలియజేస్తూ జిల్లాలోని ఆర్యవైశ్య మహిళల ఐక్యతకు కృషి చేస్తానని ఉమామహేశ్వరి తెలిపారు. ఆర్యవైశ్య మహిళలను రాజకీయంగా చైతన్య పరిచేందుకు తన వంతు కృషిచేసి సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆమె ఎన్నికపై జిల్లా



పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, గరినే శ్రీధర్ ,వంగవీటి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి సతీష్, దివ్వెల రామారావు, మూడు గుంట్ల శ్రీనివాసరావు, తవిడిశెట్టి నాగేశ్వరరావు, ఓరుగంటి పాండు యాదా సుధాకర్, వైశ్య యువజన సంఘ నాయకులు యిమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, ఓరుగంటి నిఖిల్ ,బెలిదే భరత్, వంగవీటి శరత్చంద్ర, అవోప కార్యవర్గం, వాసవి క్లబ్స్ బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలిపారు.

## డప్పు శివకుమార్ జ్ఞాపకార్థంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం



కేశంపేట మార్చి 9(నిజం చెపుతాం) కేశం పేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామ పంచాయితీ లోని డపు శివ కుమార్ జ్ఞాపకార్థం గా నిర్వహించిన రక్త దాన శిబిరం విజయవంతం అయింది. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ మహబూబ్ నగర్ వారి చే నిర్వహించిన రక్త దాన శిబిరంలో 22 మంది యువకులు స్వచ్ఛంధంగా రక్తదానం చేశారు,ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మహబూబ్ నగర్ డాక్టర్ రాజు బృందం తో పాటు యువకులు మనోహర్ గౌడ్,ప్రభు,మల్లేష్,ప్రశాంత్,గోపాల్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

**- సిఐ వేణుగోపాల్..**



మాడ్గుల మార్చి 09 (నిజం చెపుతాం):మాడ్గుల పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఈ మేరకు సీఐ వేణుగోపాల్ తెలిపిన వివరాల మేరకు మాడ్గుల మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన పి శ్రీను గత కొన్ని రోజుల క్రితం జీవనోపాది కొరకు హైదరాబాద్ వెళ్ళి తిరిగి రాకపోవడంతో అతని ఫోను స్విచ్ ఆఫ్ ఉండడంతో భార్య మహేశ్వరి ఆదివారం మాడ్గుల పోలీస్ స్టేషన్ లొ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వేణుగోపాల్ తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**- సీఐ వేణుగోపాల్..**



మాడ్గుల మార్చి 09 (నిజం చెపుతాం): మండలంలో అక్రమంగా ఇసుక,రేషన్ బియ్యం,నల్లమట్టి,ఎర్రమట్టి, మత్తు పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ వేణుగోపాల్ హెచ్చరించారు. మాడ్గుల మండలంలోని అందుగుల గ్రామంలో అనుమతులు లేకుండా 2 ట్రాక్టర్లు టీఎస్ 07 హెచ్ వి 0859, రిజిస్ట్రేషన్ లేని కొత్త ట్రాక్టర్ షెష్ నెంబర్ ఎం బి ఎన్ డబ్ల్యు హెచ్ బి డిబి 5పి బి డి 00327 గల ట్రాక్టర్ అక్రమంగా ఇసుక తరలిస్తుండగా అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు పెట్రోలింగ్ పోలీసులు అదుపులోనికి తీసుకొని విచారించగా అనుమతులు లేవని డ్రైవర్లు తెలుపగా ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని,డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వేణుగోపాల్ తెలిపారు.

## రాధాకృష్ణ బాలిక భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం..





గండిపేట్, మార్చి 9 (నిజం చెపుతాం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నానల్ నగర్ రాధాకృష్ణ బాలిక భవన్ అనాధాశ్రమంలో మహిళా దినోత్సవాన్ని కార్వాన్ నియోజకవర్గం మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మామిడి మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా ప్రెసిడెంట్ ఉషాశ్రీ పాల్గొని, మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అనంతరం మామిడి మాధవి మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా చదువుతోపాటు స్కిల్ కూడా కలిగి ఉండాలని పేర్కొన్నారు. మహిళలు ప్రతి పనిలో నైపుణ్యత సాధించి విజయాన్ని సాధించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ధైర్యం కోల్పోకుండా బాలికలు ముందుకు సాగాలని ఆమె చెప్పారు. రాధాకృష్ణ బాలిక భవన్ ఆశ్రమంలో మహిళా దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమారాణి, వైద్యులు లత, కవిత, గాయత్రి, సౌమ్య, కవిత తో పాటు మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భైరఖాన్ పల్లి గ్రామ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**- బ్రహ్మోత్సవాలలో బండలాగుడు పోటీలను ప్రారంభించిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్**
**- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో మొదటి బహుమతి రూ. 75 వేల నగదు అందజేత**

కేశంపేట మార్చి 09(నిజం చెపుతాం) కేశంపేట మండలం భైరఖాన్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు కనుల విందుగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే ఆదివారం దేవాలయానికి భక్తుల పోటెత్తారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో బండలాగుడు పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ బండలాగుడు పోటీలను ప్రారంభించిన అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా రూ. 75 వేల నగదును మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఇవ్వడం పట్ల గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని, స్వామివారి కృప దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి యేటా గ్రామంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని, మన హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ, పాటించవలసిన బాధ్యత మనందరి పై ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు యాదగిరి రావు, పెంటనోళ్ళ యాదగిరి,



కృష్ణయ్య, వెంకటయ్య, లక్ష్మీనారాయణ నాయకులు ప్రేమ కుమార్ గౌడ్, జమాల్ ఖాన్, సాజిద్, వేణు, ద్రోణాచారి, బాబు, యాదగిరి, భాస్కర్, రామకృష్ణ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి...



గండిపేట్, మార్చి 9 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవాలయాలు, మసీదులు, చర్చిల లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీస్ నిగా ఉంటుందని గోల్కొండ పోలీస్ డివిజన్ ఏసిపి మహమ్మద్ ఫయాజ్, లంగర్ హౌస్ ఇన్స్పెక్టర్ రఘుకుమార్ లు తెలిపారు. ఆదివారం లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్లో దేవాలయాలు, మసీదులు, చర్చిల కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ అన్ని మతాల పండుగలను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలకు పోలీస్ సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ప్రతి రెండు రోజులకు ఒక మారు అక్కడికి వెళ్లి పరిశీలించి, అక్కడి సమస్యలను పోలీస్ సిబ్బంది తెలుసుకుంటారని తెలిపారు. అంతేకాకుండా ఆ ప్రాంతాల్లో జరుగుతున్న విషయాలను ఎప్పటికప్పుడు పోలీస్ సిబ్బందికి తెలియచేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు వివిధ దేవాలయాలు, మసీదులు, చర్చిల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భైంసా మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరవేస్తాం



కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందిఎమ్మెల్యే పవార్ రామారావు పటేల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంతో పటేల్ను సన్మానించిన పట్టణ బిజెపి కమిటీమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 09 (నిజం చెపుతాం) బైంసా మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరవేయడమే తమ లక్ష్యమని వచ్చే ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కచ్చితంగా దక్కించుకుంటామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. రెండు ఎమ్మెల్సీ ఎన్నికల విజయంతో బిజెపి పట్టణ కమిటీ నాయకులు ఆదివారం అధ్యక్షులు ఎనపోతుల మల్లేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భైంసా లో మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరవేయడం, కార్యకర్తల ఎన్నో సంవత్సరాల కల, అని అందుకు అనుగుణంగా ముందుకు సాగుతానన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ఇక్కడ జరిగిన ఎన్నికల్లో ప్రతిసారి బిజెపికి మెజార్టీ వచ్చిందని ఈ సందర్భంగా ఓటర్లకు, కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలియజేశారు. కష్టపడిన వారికి బిజెపి పార్టీ ఖచ్చితంగా గుర్తిస్తుందన్నారు. బిజెపి పట్టణ ఎ ను పోతుల మల్లేష్ మాట్లాడుతూ తమ నాయకుడు అన్న మాట ప్రకారం రెండు ఎమ్మెల్సీ స్థానాలకు కైవసం చేసుకున్నామని, ఇదే మాట ప్రకారం కష్టపడి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటామన్నారు. సన్మాన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ముజ్గి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.




నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, మార్చి 09(నిజం చెపుతాం ).స్రవంతి హాస్పిటల్ ఆధ్వర్యంలోనిర్మల్ మండలం లోని ముజ్గి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో డాక్టర్ దయాకర్ యాదవ్ ఎండీ జనరల్ మెడిసిన్ మరియు డాక్టర్ స్రవంతి దయాకర్ యాదవ్ ,గైనకాలజిస్ట్ ఎం బి బి ఎస్,డీజీఓ గ్రామస్థులకు వివిధ రకాలైన వ్యాధులకు,మరియు వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం మరియు మందులను పంపిణీ చేస్తూ తగు జాగ్రత్తలు సూచనలు చేస్తూ,ఇందులో అధిక సంఖ్యలో గ్రామస్తులు మరియు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కూడా పాల్గొని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జయప్రదం చేసినందుకు డాక్టర్ దయాకర్ యాదవ్ మరియు స్రవంతి దయాకర్ యాదవ్ గ్రామస్థులకు,యువతకు గ్రామ పంచాయతీ కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు

## అన్యాయంగా ఓ కుటుంబాన్ని వీధిపాలు చేసిన ఫారెస్ట్ ఆఫీసర్స్.

నిర్మల్ జిల్లా న్యూస్, మార్చి 09(నిజం చెపుతాం ).మండలం లోని సంఘటనపేట గ్రామంలో గోనె స్వామి అనే వ్యక్తి రంగపేట కొత్త గుడిసెలలో ప్లాటు ఇల్లు నిర్మించుకోవడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా అక్కడే నివసిస్తున్నాడు కానీ,దాన్ని కొందరు వ్యక్తులు చూడలేక వారి పైన కక్ష కట్టి వారిని ఫారెస్ట్ వారికి చెప్పడం జరిగింది. ఫారెస్ట్ వారు వచ్చి వారి ఇల్లును ధ్వంసం చేయడం జరిగింది.గత కొన్ని సంవత్సరాలుగా గోనె స్వామి ప్లాటు అతనిదే కానీ అక్రమంగా అరెస్ట్ చేసి వల్ల ఇల్లు ఖాళీ చేయించి. వారి సామాగ్రి మొత్తం కట్టు బట్టలతో బయట నుంచి వారిని రోడ్డు మీదకి ఇడిచేసి ఇల్లు తీసివేయడం జరిగింది. దీన్ని ప్రభుత్వం ఆదుకొని మా ప్లాటు మాకు ఇప్పియ్యాలని కోరుకుంటూ. గోనే స్వామి.

## సీఎం సహాయని పేద ప్రజలకు వరం



**- న్యాయవాది సాయి కుమార్ రెడ్డి.**

మాడ్గుల మార్చి 09 ని(జం చెపుతాం): ముఖ్యమంత్రి సహా నిధి పేద ప్రజలకు ఆపద సమయంలో కార్పోరేట్ వైద్యం చేయించుకోవడానికి ఉపయోగపడుతుందని గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ఇట్టే సాయికుమార్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన గోరటి జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకోగా ఆయనకు మంజూరైన 30 వేల రూపాయల చెక్కును గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ఇట్టే సాయికుమార్ రెడ్డి బాధితునికి ఆదివారం ఆయన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిరుదు వెంకటయ్య,పోడేండ్ల రాములు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాతూర్ పుట్టినరోజు వేడుకలు...



గండిపేట్, మార్చి 9 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విప్పు మాతూర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం రాత్రి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆధ్వర్యంలో మాతూర్ కు ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు రెడ్డి శెట్టి కృష్ణమూర్తి, కంచర్ల వెంకటేష్ గుప్తా, భీమిశెట్టి దశరథం, మలిపెద్ది రాములయ్య, సత్యం, సీనియర్ పాత్రికేయులు సదానంద్ ప్రసాద్ తివారి, కార్తీక్, సంతోష్, నాని, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## లిఘనంగా ప్రముఖ వ్యాపార వేత్త, సమాజ సేవకులు ఓం ప్రకాశ్ గౌడ్ జన్మ దిన వేడుకలు



శేరిలింగంపల్లి, మార్చ్ 09 ( నిజం చెపుతాం ) : - యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీమ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మియాపూర్ కి చెందిన ఓం ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు మియాపూర్ చెందిన ప్రముఖులు రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి మరియు శాలువా తో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు మియాపూర్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్, మియాపూర్ వైస్ ప్రెసిడెంట్ తాంద్ర రాంచందర్ గౌడ్, శరత్, వినోద్, వంశీ, కృష్ణ, ప్రవీణ్, నాగసాయి, సింహాచలం, చారి, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.